

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 459 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 28 జూన్ 2025 | వెల : 4/-

## కదులుతున్న ఫోన్
# ట్యాపింగ్ డొంక





- మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ప్రశ్నించనున్న సిట్
- ప్రభాకరరావుపై సుప్రీం కోర్టుకు సిట్
- సప్లిమెంట్ చార్జ్‌షీటుకు సిద్ధమవుతున్న విచారణ అధికారులు

*తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తును ముమ్మరం చేశారు సిట్ అధికారులు. ఇప్పటికే పలువురు రాజకీయ నేతల వాంగ్మూలం తీసుకున్నా పోలీసులు. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఫోన్ టాపింగ్ గురించి చర్చ. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక మంది రాజకీయ నాయకులను మొదలుకుని జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను సైతం టాప్ చేశారంటూ దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. అసలు నిజంగానే ఇంతమంది ఫోన్లను టాప్ చేసే అధికారం ప్రత్యేక అధికారులకు ఉంటుందా..? ఎవరి అనుమతులు తీసుకొని ఇంత మంది ఫోన్లను ట్యాప్ చేశారు..?*

3



## కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల..
## ప్రశ్నార్థకంగా సాగునీటి ప్రాజెక్టుల భవితవ్యం

- పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు
- కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది
- ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు
- ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు.
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు


## పీవీ నరసింహారావు దేశ ప్రగతిని
# పరుగులు పెట్టించారు

- పీవీ నరసింహారావు స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం
- నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయి
- రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట



హైదరాబాద్

మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల - మిగతా3లో



### పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి

- పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నది
- ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక



### స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు

- కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది
- దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయింది



### రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్..

- క్షమాపణ చెప్పాల్సిందే..
- 'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు
- బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్


# మార్పు అంటే ఇదేనా?

- అన్నపూర్ణ క్యాంటీన్‌ల పేరు మార్పుపై బండి సంజయ్ ఫైర్
- తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చింది
- ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే



హైదరాబాద్

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం - మిగతా3లో



### ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక


- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణం
- "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్ఠాత్మక బిడ్‌ను గెలుచుకొంది
- కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది

## పురపాలక ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వానికి
# హైకోర్టు నోటీసులు

- తదుపరి విచారణను వచ్చే నెల 11కి వాయిదా
- నిర్మల్ పురపాలక సంఘం పాలకవర్గానికి గడువు ముగిసినప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని పిటిషన్ దాఖలు

హైదరాబాద్

నిర్మల్ పురపాలక సంఘానికి సకాలంలో ఎన్నికలు నిర్వహించడంలేదంటూ దాఖలైన పిటిషన్‌పై ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 11కి వాయిదా వేసింది. నిర్మల్ పురపాలక సంఘం పాలకవర్గానికి గడువు ముగిసినప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని ఎస్.రాజేందర్ పిటిషన్ దాఖలు చేశారు. - మిగతా3లో



# కరాచీ టూ ఇండియా...వయా దుబాయ్



**ముంబై :** పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ.. పాక్‌తో కొంతమంది దొంగతనంగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా నవీ ముంబైలోని పోర్టులో ఓ భారీ షిప్ వచ్చింది. అందులో ఏకంగా 39 భారీ కంటైనర్లు పాకిస్థాన్‌కు చెందినవిగా అధికారులు గుర్తించారు. పూర్తి వివరాలు చూస్తే.. అక్రమ వ్యాపారం నియంత్రణలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ నవీ ముంబైలోని నవా షెవా ఓడరేవులో పాకిస్తాన్ నుండి వచ్చిన వస్తువులతో నిండిన 39 కంటైనర్లను స్వాధీనం చేసుకుంది. 1,115 మెట్రిక్ టన్నులు ఉన్న ఈ కంటైనర్లు సుమారు రూ. 9 కోట్ల విలువైనవిగా అధికారులు అంచనా వేశారు. పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న నిషేధిత వస్తువులను థర్డ్ పార్టీ కంట్రీస్ నుంచి ఇండియాలోకి దిగుమతి చేసుకునే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా దుబాయ్, యూఏఈ ద్వారా అడ్డుకునేందుకు "ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్" అనే కోడ్‌నేమ్‌తో కూడిన ఈ హై-స్టేక్స్ ఆపరేషన్ ప్రారంభించారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే ఈ కంటైనర్లు పట్టుబడ్డాయి.ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం.. స్వాధీనం చేసుకున్న వస్తువులు భారతదేశ దిగుమతి విధానాన్ని స్పష్టంగా ఉల్లంఘించాయి, ఇది పాకిస్తాన్ మూలాల ఉత్పత్తులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం, రవాణా చేయడాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. దిగుమతి చేసుకునే సంస్థ భాగస్వాములలో ఒకరిని గురువారం అరెస్టు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడుల తర్వాత, ప్రభుత్వం మే 2, 2025 నుండి పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయిన లేదా ఎగుమతి చేసిన వస్తువుల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం లేదా రవాణా చేయడంపై సమగ్ర నిషేధం విధించింది. గతంలో, అటువంటి వస్తువులు 200 శాతం కస్టమ్స్ సుంకానికి లోబడి ఉండేవిఅయితే ఇన్ని కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ కొంతమంది దిగుమతిదారులు వస్తువుల మూలాన్ని తప్పుగా పేర్కొని, సంబంధిత షిప్పింగ్ పత్రాలను తారుమారు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. "రెండు వేర్వేరు సందర్భాలలో ఈ సరుకులను నవా షెవా పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకులను జంఇ-మూలం అని తప్పుగా పేర్కొన్నారు. కానీ, నిజానికి అవి పాకిస్థాన్ వస్తువులు. భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చాయని దర్యాప్తులో తేలింది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది.దర్యాప్తులో ఈ వస్తువులను మొదట పాకిస్తాన్ నుండి దుబాయ్‌కు ఒక సెట్ కంటైనర్లు, ఓడలపై రవాణా చేశారని, ఆ తర్వాత భారతదేశానికి వెళ్లే మరొక సెట్ కంటైనర్లు, ఓడలకు బదిలీ చేశారని తేలింది. ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో సేకరించిన పత్రాల విశ్లేషణ, వస్తువులను మరింత పరిశీలించినప్పుడు పాకిస్తాన్‌లోని కరాచీ ఓడరేవు నుండి కార్గో తరలింపు మార్గాలు, దుబాయ్‌లోని జాబెల్ అలీ ఓడరేవు వద్ద భారత ఓడరేవులకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌షిప్‌మెంట్‌లు బయటపడ్డాయి. పాకిస్తాన్ సంస్థలతో డబ్బు బదిలీలు/ఆర్థిక సంబంధాలను కూడా అధికారులు గుర్తించారు. ఇది అక్రమ ఆర్థిక ప్రవాహాల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించింది. "ఈ మొత్తం కార్యనిర్వహణ విధానం పాకిస్తాన్, యూఏఈ జాతీయులతో కూడిన సంక్లిష్టమైన లావాదేవీల వెబ్ ద్వారా నిర్వహించారు. ఇది వస్తువుల నిజమైన మూలాన్ని, అంటే పాకిస్తాన్‌ను అస్పష్టం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ జోడించింది.

# రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్



**పాట్నా:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం వేడెక్కింది. బీహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ స్పీడ్ పెంచారు. అధికార నితీష్ కుమార్, కాంగ్రెస్‌ను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేశారు. తాజాగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ప్రశాంత్ కిషోర్ సవాల్ విసిరారు. బీహార్ పట్ల రాహుల్‌కు ఉన్న నిబద్ధతను పీకే ప్రశ్నించారు. జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు. బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్ చేస్తున్నాను. రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు.. పోతున్నారు. కానీ, ఎలాంటి యాత్రలు చేపట్టడం లేదు. రాహుల్ ఏదైనా ఒక గ్రామంలో ఒక్కరోజు ఉండగలిగితే.. ఆయన వ్యాఖ్యలను నేను అంగీకరిస్తాను. మీరు ఢిల్లీలో కూర్చుని.. బీహారీలను చూసి నవ్వండి. మాకు ఉపన్యాసాలు ఇవ్వడానికి మాత్రం ఇక్కడి రండి అని ఘాటు విమర్శలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా పీకే టార్గెట్ చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఆర్ఎస్ఎస్, బీజేపీ, టీడీపీతో సంబంధాలున్నాయి. చివరకు కాంగ్రెస్‌లో చేరి ముఖ్యమంత్రి కాగలిగారు. సీఎం అయిన తర్వాత ఆయన బీహారీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. శ్రమ చేయడం బీహారీల డీఎన్ఏలోనే ఉంది. బీహారీలు శ్రమ చేయడం కోసమే పుట్టారు అంటూ ఆయన మాట్లాడారు. ఆయన ఎందుకు అలా అన్నారు?. బీహారీ ప్రజల గురించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. బీహారీల ప్రజల పట్ల సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం, అగౌరవం ఉంది. 1989లో అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ బీహార్‌ను అభివృద్ధి కేంద్రంగా మారుస్తానని చెప్పారు. ఆ డబ్బు ఎక్కడికి పోయింది?. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాబట్టి మీరు బీహార్‌కు ఏం చేశారో మాకు చెప్పండి? అని ప్రశ్నించారు. సిక్కులకు జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ క్షమాపణ చెబితే.. రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రచారం చేసే ముందు బీహారీలకు కూడా క్షమాపణ చెప్పాలి. బీహారీలు శ్రమ కోసమే పుట్టినట్లయితే, మీరు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు? తెలంగాణలో ప్రచారం చేసి అక్కడ మీ ఓట్లు పొందండి. బీహార్‌లో కాంగ్రెస్‌కు ఉనికి లేదు. రాహుల్ గాంధీకి నిజంగా రాజకీయ బలం ఉంటే, ఆయన బీహార్‌లో ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలి. లాలూ పార్టీలో పొత్తు లేకుండా బరిలో దిగాలి అని సవాల్ విసిరారు.

# ఇరాన్‌కు రూ.2.5 లక్షల కోట్లు ప్రతిపాదనను పరిశీలిస్తున్న ట్రంప్ కార్యవర్గం




**ఇంటర్నెట్‌డెస్క్:** పౌరుల అవసరాల కోసం అణు విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు ఇరాన్‌కు సహకరించే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యవర్గం పరిశీలిస్తోంది. దీనికింద టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేసేలా ప్రతిపాదన ఉన్నట్లు సీఎన్ఎన్ పత్రిక కథనంలో పేర్కొంది. టెహ్రాన్‌ను ఎలాగైనా చర్చలకు టేబుల్ పైకి తీసుకువచ్చేలా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిన మర్నాడు ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, గల్ఫ్ దేశాల ప్రతినిధులతోను శ్వేతసౌధంలో కొన్ని గంటల పాటు సమావేశం అయ్యారు. అదే సమయంలో కొందరు అమెరికా, పశ్చిమాసియా ప్రతినిధులు ఇరాన్‌కు చెందిన కీలక నాయకులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఈ చర్చలు కొనసాగుతున్నట్లు సీఎన్ఎన్ వెల్లడించింది. కాకపోతే ఇరాన్ అణుశుద్ధి చేపట్టకూడదన్న తమ విధానంలో మాత్రం ఎటువంటి రాజీ పడకూడదని అమెరికా భావిస్తోంది. ప్రాథమికంగా పౌర అణు కార్యక్రమానికి 20 నుంచి 30 బిలియన్ డాలర్లు ఖర్చు కావచ్చని అంచనాకు వచ్చింది. అరబ్ భాగస్వాములు కూడా ఈ ఖర్చులో కొంత పంచుకోవాలని అమెరికా ఆశిస్తోంది. కొన్నాళ్ల క్రితం ఇరాన్-అమెరికా మధ్య చర్చల్లో కూడా పౌర అణు విద్యుత్తు కేంద్రాల ఏర్పాటు అంశం ప్రస్తావనకు వచ్చింది. ఆంక్షల తొలగింపుతోపాటు, వివిధ బ్యాంకుల్లో అమెరికా స్తంభింపజేసిన 6 బిలియన్ డాలర్లను వినియోగించుకొనే అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన వచ్చింది. మరోవైపు ఇరాన్ మాత్రం అణుచర్చలు జరిపే ఉద్దేశం తమకు లేదని ఇప్పటికే తేల్చిచెప్పింది. ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా చేసిన దాడులు తమ అణుకేంద్రాలకు తీవ్ర నష్టం కలిగించాయని చెప్పారు. ప్రస్తుతం ఈ చర్చల కోసం ఖతార్ మధ్యవర్తిత్వం వహిస్తోందని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ వెల్లడించారు. ఇటీవల జరిగిన నాటో సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ వచ్చే వారం టెహ్రాన్‌తో చర్చలు జరుపుతానని ప్రకటించడం గమనార్హం.

# హార్ముజ్ మూసివేత గండం గడిచినట్లేనా?!

ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికాల యుద్ధం నేపథ్యంలో హార్ముజ్ జల సంధిని మూసివేస్తామని ఇరాన్ ప్రకటించడం కలకలం రేపింది. దీనికి ఎందుకంత ప్రాధాన్యం? ఇది ఇరాన్‌కు ఉత్తర భాగంలో, ఒమన్, యూఏఈ దేశాలకు పశ్చిమ భూభాగంలో ఉంటుంది. ఈ జలసంధి ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాల్లో 50 కి.మీ. వెడల్పుతో ఉంటుంది. లోతు చాల ఎక్కువగా ఉండి పెద్ద రవాణా నౌకలు కూడా ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. ఇది గల్ఫ్ దేశాలను అరేబియా సముద్రానికి అనుసంధానిస్తుంది. హార్ముజ్ జలసంధి ద్వారా ఒక్క ఇరాన్ కాకుండా ఇంకా గల్ఫ్ దేశాలైన ఇరాక్, కువైట్, ఖతర్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా ఆయిల్ సరఫరా చేస్తుంటాయి. అమెరికాలోని ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ అంచనా ప్రకారం 2023లో ఈ జలసంధి ద్వారా 2 కోట్ల బారెళ్ల క్రూడ్ ఆయిల్ని ఆ యా గల్ఫ్ దేశాలు సరఫరా చేశాయి. దీని విలువ సుమారు 600 బిలియన్ల డాలర్లు. ఇది ఒక్క ఏడాదిలో జరిగిన ఆయిల్ సరఫరా విలువ. యూకే ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మాజీ డైరెక్టర్ సర్ అలెక్ యూన్గర్ అంచనా ప్రకారం ఈ జలసంధిని మూసివేయడం వల్ల ఆయిల్ రేట్లు అంచనాకు మించి పెరిగే అవకాశముంటుంది. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా ప్రభావి తమవుతాయి. ఈ జలసంధి ద్వారా ముఖ్యంగా ఆసియా దేశాలకు ఆయిల్ సరఫరా అవుతోంది. చైనా దిగుమతి చేసుకొనే 90% ఆయిల్ ఒక్క ఇరాన్ నుంచే సప్లై అవుతుంది. ఇండియా 60% క్రూడ్‌ను దిగుమతి చేసుకుంటోంది. దక్షిణ కొరియా 60%, జపాన్ ఉపయోగించే ఆయిల్‌లో మూడొంతులు ఈ జలసంధి ద్వారానే దిగుమతి అవుతోంది.

## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు" అని అమిత్ షా వివరించారు.

## పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి



పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనాలని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కోరారు. అమెరికాలో జననాల రేటు తగ్గుతుండటంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నదని, దాన్ని నివారించాలంటే సంతానం కనగలిగిన వాళ్లు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక పేర్కొన్నది. దాన్ని ఉటంకిస్తూ మస్క్ తాజా పోస్టు చేశారు. ఈ నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ తదితర దేశాల్లో జననాల రేటు ప్రతి ఏడాది తగ్గుతోందని, దాంతో జనాభా క్రమంగా పడిపోతోందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. అమెరికా లాంటి దేశాల్లో జననాల రేటు తగ్గుతుండటం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20 ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్య సమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తంచేసింది. ఇటీవల యూఎన్ఎఫ్‌పీఏ విడుదల చేసిన నివేదిక.. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేట్లు క్రమంగా తగ్గుతున్నట్లు వెల్లడించింది. పలు ఆరోగ్య సమస్యల వల్ల దాదాపు వందల మిలియన్ల మంది ప్రజలు తాము కోరుకున్నంత మంది పిల్లలను కనలేకపోతున్నారని ఏజెన్సీ పేర్కొంది. సరైన భాగస్వామి దొరకకపోవడం పిల్లలను పెంచడానికి అధిక ఖర్చులు లాంటివి కూడా కారణమవుతున్నాయని తెలిపింది. మరోవైపు సంతానోత్పత్తి రేటును తగ్గించడంలో భారత్ గణనీయమైన పురోగతిని సాధించిందని యూఎన్ఎఫ్‌పీఏ భారత ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నార్ పేర్కొన్నారు.

## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు



**ఇంటర్నెట్ డెస్క్:** ఒకే ఒక్క కుటుంబం వల్ల దేశంలో అత్యయిక పరిస్థితి ఏర్పడిందంటూ కేంద్ర మంత్రి జైశంకర్ కాంగ్రెస్‌ను పరోక్షంగా దుయ్యబట్టారు. కుర్చీ కోసం వారు ఏదైనా చేస్తారంటూ విమర్శలు గుప్పించారు. ఎమర్జెన్సీ ప్రకటించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయిందని జైశంకర్ అన్నారు. స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దనే పాఠాన్ని అత్యవసర పరిస్థితి నుంచి దేశం నేర్చుకుందని అన్నారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించారని జైశంకర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ భారత రాజ్యాంగ విలువలను పక్కనపెట్టిందని.. ప్రజల ప్రాథమిక హక్కులు నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పట్లో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయని, సుమారు 1.5 లక్షల మంది జైలు పాలైనట్లు తెలిపారు. అందువల్లే జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా జరుపుకున్నామన్నారు. కొంతమంది వ్యక్తులు రాజ్యాంగాన్ని పట్టుకొని ప్రజల్లో తిరుగుతారే కానీ.. వారి ఉద్దేశాలు మాత్రం రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉంటాయని విమర్శించారు. తాము చేసిన తప్పుల గురించి కాంగ్రెస్ నేతలు ఎప్పుడూ విచారం వ్యక్తంచేయరని.. వారి నిర్ణయాలు తప్పని ఒప్పుకోరని దుయ్యబట్టారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితికి 50 ఏళ్లు పూర్తవడంతో నాటి పరిస్థితులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించినట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఇందులోభాగంగా అత్యవసర పరిస్థితికి సంబంధించిన అన్ని చట్టపరమైన రికార్డులను సేకరించి.. భావితరాల కోసం వాటిని భద్రపరచాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల.. ప్రశ్నార్థకంగా సాగునీటి ప్రాజెక్టుల భవితవ్యం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగు నీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు.

ఏడాదిన్నర పాలనలో జరిగిన ప్రాజెక్టుల ప్రమాదాలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనాలు..

ఖమ్మం: పెద్దవాగు కొట్టుకుపోయింది

నల్లగొండ: సుంకిశాల కుప్ప కూలింది.

పాలమూరు: వట్టెం పంప్ హౌజ్ జలమయమైంది.

నల్గొండ: ఎస్ఎల్‌బీసీ కుప్ప కూలింది.

జోగులాంబ గద్వాల్: జూరాల ప్రాజెక్టు గేట్ల రోప్స్ తెగిపోయాయి.

సంగారెడ్డి: మంజీర డ్యాం అప్రాన్ వరద దాటికి



కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి.

పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదు? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు? కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

నీళ్లు: బనకచర్ల ద్వారా ఏపీ తరలించే కుట్ర

నిధులు: ఏపీకి తరలివెళ్తున్న కేంద్ర నిధులు

నియామకాలు: నోటిఫికేషన్ల కోసం విద్యార్థులు రోడ్లెక్కే పరిస్థితి.

రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కదులుతున్న ఫోన్ ట్యాపింగ్ డొంక

హైదరాబాద్

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తును ముమ్మరం చేశారు సిట్ అధికారులు. ఇప్పటికే పలువురు రాజకీయ నేతల వాంగ్మూలం తీసుకున్నా పోలీసులు. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఫోన్ టాపింగ్ గురించి చర్చ. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక మంది రాజకీయ నాయకులను మొదలుకుని జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను సైతం టాప్ చేశారంటూ దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. అసలు నిజంగానే ఇంతమంది ఫోన్లను టాప్ చేసే అధికారం ప్రత్యేక అధికారులకు ఉంటుందా..? ఎవరి అనుమతులు తీసుకొని ఇంత మంది ఫోన్లను ట్యాప్ చేశారు..? మొన్నటి వరకు అరెస్ట్ అయిన పోలీస్ అధికారులు ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధా కిషన్ రావు, అందరూ కూడా ప్రభాకర్ రావు చెబితేనే తాము ఇదంతా చేశామని చెబుతున్నారు. విదేశాల్లో ఉన్న ప్రభాకర్ రావు హైదరాబాద్‌కు రానే వచ్చాడు. కానీ ప్రభాకర్ రావు కూడా తన పైఅధికారులు చెప్పినట్లే చేశానంటూ.. మరొకరి మీదికి టాపింగ్ వ్యవహారాన్ని నెట్టేస్తున్నారు. అసలు రాష్ట్రంలో ఫోన్ టాపింగ్ అధికారం ఎవరికి ఉంటుంది..?రాష్ట్ర పరిధిలో ఫోన్ టాపింగ్ చేయాలి అంటే టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం నిబంధనలకు లోబడి చేయవచ్చు. టెలిగ్రాఫ్ యాక్ట్ 419ం. ప్రకారం దేశ భద్రతకు ఆటంకం కలిగించే సందర్భాల్లో వారి ఫోన్లను ట్యాప్ చేయవచ్చు. ప్రజల భద్రతకు సంబంధించిన వ్యవహారాల్లో ఆటంకం కలిగించే వ్యక్తుల ఫోన్లను టాప్ చేయవచ్చు. ఇలాంటి ప్రమాదక సందర్భాల్లో కూడా ఒక ఫోన్ నెంబర్‌ను టాప్ చేయాలి అంటే ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 419ం ప్రకారం కొన్ని నియమాలు ఉన్నాయి. టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు లేకుండా ఫోన్ టాపింగ్ జరగడం అసాధ్యం. తెలంగాణ ఫోన్ టాపింగ్ వ్యవహారంలో సర్వీస్ ప్రొవైడర్ల నుండి వచ్చిన డేటా ఆధారంగా సిట్ దర్యాప్తు కొనసాగిస్తుంది. అసలు సర్వీస్ ప్రొవైడర్లకి ఏ స్థాయి అధికారులు చెబితే ఫోన్లను టాప్ చేశారో టీవీ9 మీకు క్లియర్ గా వివరిస్తుంది. డిసిగ్నేటెడ్ అథారిటీ ? ఇంటెలిజెన్స్ చీఫ్, ఎస్ఐబీ చీఫ్, ఆప్ సెల్ చీఫ్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాంపిటెంట్ అథారిటీ ? రాష్ట హోం శాఖ సెక్రెటరీ, రివ్యూ కమిటీ ? చీఫ్ సెక్రటరీ, లా సెక్రటరీ, ప్రభుత్వ కార్యదర్శి ఉంటారు. ఈ మూడు లేయర్ల వారిగా రాష్ట్రంలో ఫోన్ టైపింగ్ జరుగుతుంది. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో అంటే ఏదైనా ఎమర్జెన్సీ టైంలో డెసిగ్నేటెడ్ అథారిటీగా ఉన్న ప్రభాకర్ రావ్ ఫోన్లను ట్యాప్ చేయవచ్చు. ఈ డెసిగ్నేటెడ్ అథారిటీ అధికారులు టెలికాం సర్వీస్ ప్రొవైడర్లకు ఫోన్ నెంబర్లను లేదా ఈమెయిల్ ఐడీలను పంపించి ట్యాప్ చేయమని ఆదేశాలు ఇస్తారు.అయితే ఎవరి ఫోన్ నెంబర్లను టాప్ చేస్తున్నారో ఆ వివరాలను కాంపిటేంట్ అథారిటీకి అంటే రాష్ట్ర హోం సెక్రటరీకి మూడు రోజూలో ఇంటెలిజెన్స్ చీఫ్, ఎస్ఐబీ చీఫ్ తెలపాలి. ఆ ఫోన్ నెంబర్లను పరిశీలించి దాని వెనక పర్యవసానాలు గమనించి వారి వల్ల దేశ భద్రతకు గానీ ప్రజల భద్రతకు గానీ ఎంతవరకు హానికరమో తెలుసుకొని తిరిగి ఏడు రోజుల్లోపు హోం సెక్రటరీ అనుమతులు ఇస్తూ డెసిగ్నేటెడ్ అధికారికి ట్యాప్ చేయమని ఆదేశాలు ఇస్తారు .అయితే ఇప్పుడు జరుగుతున్న ఫోన్ టాపింగ్ వ్యవహారంలో డిసిగ్నేటెడ్ అధికారిగా ఉన్న ప్రభాకర్ రావు ప్రజల భద్రతకు హాని కలిగించే మావోయిస్టుల నంబర్లను టాప్ చేస్తున్నామని చెప్పి అధికారులను మభ్యపెట్టి మావోయిస్టుల నంబర్లకు బదులు రాజకీయ నాయకులు, జర్నలిస్టు, హైకోర్టు జడ్జీల ఫోన్ నెంబర్లను పొందపరచి కాంపిటంట్ అధికారిగా ఉన్న హోంశాఖ సెక్రటరీకి పంపించి టాపింగ్ అనుమతులు తీసుకున్నారు. నిబంధనల ప్రకారం ప్రభాకర్ రావు ఏ ఫోన్ నెంబర్లను అయితే ట్యాప్ చేస్తున్నారో మూడు రోజుల్లో ఆ ఫోన్ నెంబర్లతో పాటు వివరాలను హోం శాఖకు పంపించాల్సి ఉంటుంది. ఏడు రోజుల్లోపు హోం శాఖ వీటిని పరిశీలించి అనుమతులు ఇస్తుంది. ఒకవేళ ఏడు రోజుల్లోపు హోం శాఖ నుండి డిసిగ్నేటెడ్ అధికారైనా ప్రభాకర్ రావుకు ఎలాంటి సమాచారం రాకపోతే తక్షణమే ఆ ఫోన్ నెంబర్ను టాప్ చేయడం నిలిపివేయాలి. ఇక ముందు ఆ ఫోన్ నెంబర్‌ను ట్యాప్ చేయాలి అనుకుంటే హోం సెక్రటరీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.ఇక రివ్యూ కమిటీ సభ్యులుగా ఉన్న ప్రభుత్వ ప్రధాని కార్యదర్శి, లా సెక్రటరీ ప్రతి రెండు నెలలకు ఒకసారి రివ్యూ కమిటీ సమావేశం జరగాలి. లీగల్ టాపింగ్



కు సంబంధించి నిబంధనలకు లోబడి జరుగుతుందా లేదా అనేది ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై చర్చించాలి. సక్రమంగా నిబంధనలకు లోబడి జరుగుతున్న టాపింగ్ వివరాలను పరిశీలించి 6 నెలలకు మించి ఆ నంబర్‌ను టాప్ చేయకుండా చూడాలి. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో ఆ నంబర్‌ను మళ్లీ టాప్ చేయాలి అనుకుంటే మూడు నెలలకు మించి ఒక ఫోన్ నెంబర్‌ను ట్యాప్ చేయకూడదు. టెలిగ్రాఫ్ చట్టంలోని 419ం సబ్ క్లాస్ 17 ప్రకారం ప్రజల భద్రతకు హాని కలిగించే వారి ఫోన్లను మాత్రమే టాప్ చేయాలి. టెలిగ్రాఫ్ యాక్ట్ సెక్షన్ 5 సబ్ క్లాస్ 2 ప్రకారం ప్రజల భద్రతకు హాని కలిగించే వారి ఫోన్లను ట్యాప్ చేయడం టెలిగ్రాఫ్ చట్టంలోని రూల్స్ లో భాగమే. ఒకవేళ టెలిగ్రాఫ్ యాక్ట్ నిబంధనను ఉల్లంఘించి టాపింగ్ జరుగుతున్నట్లు రివ్యూ కమిటీ గుర్తిస్తే తక్షణమే వాటిని నిరోధించవచ్చు. ట్యాపింగ్ చేసిన డేటా మొత్తాన్ని ధ్వంసం చేయమని రివ్యూ కమిటీ ఆదేశించవచ్చు..ఇలా ప్రజల భద్రతకు హాని కలిగించే సందర్భాల్లో మాత్రమే చేయాల్సిన ఫోన్ టాపింగ్ ను ప్రభాకర్ రావు అండ్ టీం టెలిగ్రాఫ్ యాక్ట్ చట్టాలను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల ఫోన్లు టాప్ చేస్తున్నామని పై అధికారులను మభ్యపెట్టి రివ్యూ కమిటీ సభ్యులను సైతం తప్పుదోవ పట్టించి మావోయిస్టుల నంబర్లకు బదులు రాజకీయ నాయకుల ఫోన్ నెంబర్లను ఇచ్చి టాప్ చేసేందుకు అనుమతులు పొందారు. ఇక ప్రభాకర్ రావు నుండి వచ్చిన ఆదేశాల మేరకు టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు ఆయా నంబర్లకు ఇంటర్ సెపేషన్ చేసే లైన్ ను ప్రభాకర్ రావు అండ్ టీంకు ఇచ్చారు.ఇదంతా ఒక ఎత్తు అయితే అసలు ప్రభాకర్ రావును డెసిగ్నేటెడ్ అధికారిగా నియమించడం కూడా ఇప్పుడు వివాదాస్పదమవుతుంది. 2020 జూన్ 30న ప్రభాకర్ రావు అప్పటి ఎస్ఐబీ ఇంచార్జ్ హోదాలో రిటైర్డ్ అయ్యారు. అయితే ప్రభాకర్ రావును తిరిగి రీ అపాయింట్ చేయాలని అప్పటి డీజీపీ సిఫారసు మేరకు మరో మూడు సంవత్సరాల పాటు ఆయనకు పదవీ కాలాన్ని పొడిగించారు. 2020 జూన్ 1 ప్రభాకర్ రావును ఎస్ఐబీ చీఫ్ ఆఫ్ ఆపరేషన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇక, అదే నెలలో జూన్ 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం మరో కీలకమైన జీవోను తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఉన్న సర్వీస్ ప్రొవైడర్లకు టాపింగ్ చేసే నంబర్లు పంపేందుకు డెసిగ్నేటెడ్ అధికారిగా ప్రభాకర్ రావు ను నియమిస్తూ జీవో నెంబర్ 18ని జారీ చేసింది. ఇక, అప్పటి నుండి ప్రభాకర్ రావు డెసిగ్నేటెడ్ అధికారులు ఒకరుగా ఉన్నారు. ఇక డెసిగ్నేటెడ్ అధికారులను సైతం అప్పటి డిజిపి, అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ సిఫారసు మేరకే నియమించారని ఆరోపణ ఉంది. ఫోన్ టాపింగ్ అనుమతులు ఇచ్చే డెసిగ్నేటెడ్ అధికారి జాబితాలో ప్రభాకర్ రావు తో పాటు అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్, కౌంటర్ ఇంటెలిజెన్స్ చీఫ్ సభ్యులుగా ఉన్నారు.ఇక ఫోన్ టాపింగ్ లో మరొక కీలక అంశం కాల్ డేటా రికార్డింగ్స్‌ను సర్వీస్ ప్రొవైడర్ల నుండి పొందటం. అఆఖీ లను సర్వీస్ ప్రొవైడర్ల నుండి పొందాలి అంటే కొన్ని స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్లను కేంద్ర ప్రభుత్వం 2019లో తీసుకొచ్చింది. కొన్ని సందర్భాల్లో మాత్రమే కాల్ డేటా రికార్డింగ్స్ ను తీయవచ్చు అని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ నిబంధనలకు విరుద్ధంగా ప్రభాకర్ రావు అండ్ కో ఇష్టానుసారంగా అనేకమంది ప్రముఖులకు సంబంధించిన కాల్ డేటా రికార్డింగ్స్‌ను సర్వీస్ ప్రొవైడర్లతో తీయించింది. ఏయే ఫోన్ నెంబర్లకు సంబంధించిన కాల్ డేటా రికార్డింగ్స్ తీశారు. వాటి వివరాలు ఇవ్వాల్సిందిగా ఇప్పటికే సర్వీస్ ప్రొవైడర్లకు సిట్ నోటీసులు జారీ చేసి, వారి నుండి వివరాలను సైతం తీసుకుంది. త్వరలో సిట్ కోర్టులో దాఖలు చేయబోయే సప్లమెంటరీ చార్జిషీట్‌లో ఈ వివరాలను పొందపరచనుంది.ఇక ఆధారాల ధ్వంసానికి సంబంధించి దర్యాప్తులో టెక్నికల్ అంశం ముడిపడి ఉంది. టెలిగ్రాఫ్ యాక్ట్ 419 ం సబ్ క్లాస్ 18 ప్రకారం టాపింగ్ చేసిన డేటాను ప్రతి ఆరు నెలలకు ధ్వంసం చేయవచ్చు. ప్రతి ఏడాది జనవరి జులై మొదటి వారాల్లో ఆరు నెలల పాటు ట్యాప్ చేసిన రికార్డ్స్ మొత్తాన్ని తొలగించవచ్చు. అయితే ప్రభాకర్ రావు అండ్ టీం వీటిని సైతం అక్రమంగా తొలగించినట్లు దర్యాప్తులో బయటపడింది. ఆరు నెలల పాటు సేకరించిన టాపింగ్ వివరాలు మొత్తాన్ని డెసిగ్నేటెడ్ అధికారి ఆదేశాలతో తొలగించవచ్చు. కానీ ఆ రికార్డ్స్ తొలగించే ప్రక్రియలో భాగంగా సిస్టం అడ్మినిస్ట్రేటర్ మూడు లిస్టులను ప్రిపేర్ చేయాల్సి ఉంటుంది. మొదటి లిస్టులో ఇప్పటివరకు ఎన్ని ఫోన్ నెంబర్లను ఎన్ని ఇమెయిల్ ఐడిలను ఏయే సందర్భాల్లో టాప్ చేశారో వాటి వివరాలను ఒక లిస్టులో రాయాల్సి ఉంటుంది.

ఇక మరో లిస్టులో ఇకమీదట పలానా నంబర్‌ను టాపింగ్ చేయనవసరం లేదు అని భావించే ఫోన్ నెంబర్లను క్రోడీకరించాల్సి ఉంటుంది. ఇక మూడవ లిస్టులో ఇప్పటివరకు టాప్ చేసిన నంబర్‌ను మరో ఆరు నెలల పాటు ట్యాప్ చేయాలి అనుకునే వాటిని లిస్ట్ చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ టెలిగ్రాఫ్ యాక్ట్ నిబంధనలు ఉల్లంఘించి ఏయే ఫోన్ నెంబర్లు టాప్ చేశారో ఎలాంటి వివరాలు దొరకకుండా ప్రభాకర్ రావు అండ్ టీం ఎస్ఐబి ఆఫీసులో ఉన్న హార్డ్ డిస్క్ లను మార్చేసి టాపింగ్ చేసిన రికార్డ్స్ మొత్తాన్ని తగలబెట్టారు. ఈ రికార్డ్స్ ద్వంసం చేసే ప్రక్రియలో పాల్గొన్న ఇతర ఎస్ఐబి అధికారులను సిబ్బందిని సైతం సీట్ విచారించి వారి స్టేట్‌మెంట్లను తీసుకుంది. ఎస్పై బి స్టాఫ్ మొత్తం ప్రణీత్ రావు చెబితేనే ఈ రికార్డ్స్ మొత్తాన్ని తొలగించామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇక ప్రణీత్‌రావు మాత్రం ప్రభాకర్ రావు తనకు ఆదేశాలు ఇస్తేనే రికార్డ్స్ ను తొలగించాననీ స్టేట్‌మెంట్ ఇచ్చాడు.ఇప్పటికే ఈ కేసులో డెసిగ్నేటెడ్ అధికారిగా ఉన్న ప్రభాకర్ రావు ను దర్యాప్తు అధికారులు ఏ 1 నిందితుడుగా పేర్కొన్నారు. పలు దఫాలుగా ఆయన విచారణ ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రభాకర్ రావు తోపాటు డిసిగ్నేటెడ్ అధికారి హోదా లో గతంలో పనిచేసిన అప్పటి ఇంటలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్ తోపాటు, కౌంటర్ ఇంటెలిజెన్స్ చీఫ్ రాజేష్ కుమార్ స్టేట్‌మెంట్లను సైతం సీట్ రికార్డు చేసింది. ఇక అప్పటి కాంపిటెంట్ అథారిటీగా ఉన్న హోం సెక్రటరీ అయ్యిన ప్రస్తుత డిజిపి జితేందర్ స్టేట్‌మెంట్లను సైతం సిట్ అధికారులు రికార్డ్ చేశారు. ఇక త్వరలో అప్పట్లో ప్రభాకర్ రావు ను రీ అప్పాయింట్ చేయాలి అని ప్రభుత్వానికి సిఫార్సు చేయటంతో పాటు, డెసిగ్నేటెడ్ అధికారి హోదా ప్రభాకర్ రావు కి ఇవ్వాలి అని సూచించిన మాజీ డిజిపి మహేందర్ రెడ్డి స్టేట్‌మెంట్లను సైతం త్వరలోనే సిట్ అధికారులు రికార్డు చేయబోతున్నారు. ఇక రివ్యూ కమిటీ సభ్యులుగా ఉన్న అప్పటి సిఎస్, లా సెక్రెటరీ, ప్రభుత్వ కార్యదర్శిల స్టేట్‌మెంట్లను ఇప్పటికే సీట్ రికార్డు చేశారు.ప్రభాకర్ రావు రాక ముందు జరిగిన దర్యాప్తు ఒక ఎత్తైతే ప్రభాకర్ రావు వచ్చాక జరుగుతున్న దర్యాప్తు మరో మలుపు తీసుకుంది. కేవలం మావోయిస్టు ఆపరేషన్లు, ప్రజల భద్రతకు హాని కలిగించే వారి ఫోన్ నెంబర్లను టాప్ చేయవలసిన ప్రభాకర్ రావు అండ్ టీం నిబంధనలు ఉల్లంఘించి ఎవరి ఆదేశాల మేరకు రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లను టాప్ చేశారో దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఇప్పటికే పలు దఫాలుగా ప్రభాకర్ రావును విచారించిన పోలీసులు ఆయన విచారణకు సహకరించలేదని సుప్రీంకోర్టులో త్వరలోనే కౌంటర్ దాఖలు చేయబోతున్నారు. సుప్రీం కోర్ట్ రిలీఫ్ రద్దయితే, ప్రభాకర్ రావును సిట్ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. ఇక మరోవైపు ప్రభాకర్ రావు తోపాటు శ్రవణ్ రావులకు సంబంధించిన వ్యవహారాలపై త్వరలోనే సప్లమెంటరీ ఛార్జ్ షీట్‌ను సైతం సిట్ దాఖలు చేయబోతుంది.

## యువ ఇన్నోవేటర్స్‌ను ప్రోత్సహించేలా హైడియాథన్ స్టార్టప్ కాంపిటీషన్




తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ (డీట్) గుర్తింపు ఫౌండేషన్, వీవ్ మీడియా ఆధ్వర్యంలో ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ హైడియాథన్ స్టార్టప్ కాంపిటీషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా హైడియాథన్ పోస్టర్ లాంచ్ స్థానిక డీట్ ఆఫీసు కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. పోస్టర్ ఆవిష్కరణలో డీట్ డైరెక్ట ఈ ఆర్ జనార్దన్ రెడ్డి , అడిషనల్ డైరెక్టర్ పీఆర్ వంశీ, వీవ్ మీడియా టీం లాంచ్ చేశారు. వీ హబ్ సీఈఓ సీత చేతుల మీదుగా వీ హబ్‌లో లాంచింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 18-30 ఏళ్ల వయసు మధ్యలో ఉన్న కాలేజ్ స్టూడెంట్స్, యువ ఇన్నోవేటర్స్ ఈ కాంపిటీషన్ పాల్గొనవచ్చని ఫౌండేషన్ డైరెక్టర్ నరేంద తెలిపారు. విజేతలకు ప్రైజ్ మనీతో పాటు , అప్ స్కిల్లింగ్, ఇంకుబేషన్ సపోర్ట్, ఫండింగ్ సపోర్ట్ అందిస్తున్నామని 'గుర్తింపు ఫౌండేషన్' డైరెక్టర్ నరేంద తెలిపారు.

## మార్పు అంటే ఇదేనా..?

-మొదటిపేజీ తరువాయి

పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## పురపాలక ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. మార్చి 25వ తేదీతో నిర్మల్ పురపాలక సంఘం గడువు ముగిసిందని, అయినా ఎన్నికలు నిర్వహించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది నరేష్ రెడ్డి వాదించారు.

## పీవీ నరసింహారావు దేశ ప్రగతిని పరుగులు పెట్టించారు

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మరి ఇంత చిల్లర పాలనా..? రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆర్ఎస్పీ




మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.

**అసలేం జరిగిందంటే..?**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా %-% వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

## సంపాదకీయం

# 2027 నాటికి పునర్విభజన జరిగేనా?

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో నియోజకవర్గాల పునర్విభజన ఒక ముఖ్యమైన వ్యవస్థాపక ప్రక్రియ. ఇది జనాభా ప్రాతిపదికన ప్రజలకు సముచితమైన ప్రాతినిధ్యాన్ని కల్పించేందుకు అవసరమవుతుంది. దేశంలోని పార్లమెంటు మరియు శాసనసభ నియోజకవర్గాల భౌగోళిక విభజనను, పరిమాణాన్ని సమయానుకూలంగా పునర్నిర్వచిం చడమే ఈ ప్రక్రియ యొక్క లక్ష్యం. రాజ్యాంగంలోని అధికరణ 82 మరియు 170 ప్రకారం, ఇది సవరణల ద్వారా అమలవుతుంది. చివరిసారిగా 2002లో పునర్విభజన జరిగి, 2008లో అమలులోకి వచ్చింది. కానీ రాజ్యాంగ 84వ సవరణ (2002) ప్రకారం, తదుపరి పునర్విభజనను 2026 వరకు నిలిపివేశారు. అంటే, 2026 తర్వాత జరగనున్న జనాభా గణన ఆధారంగా కొత్త డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, 2027 నాటికి దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన జరగవచ్చని అంచనా. ఈ నేపథ్యంలో తెలంగాణలో శాసనసభ స్థానాలు 119 నుండి 153కి పెరగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అంశంపై 2014లో వెలువడిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 26వ విభాగంలో స్పష్టంగా ప్రస్తావించ బడింది. అయితే, 2026లోని రాజ్యాంగ పరిమితి పూర్తయ్యే దాకా కేంద్ర ప్రభుత్వం ఈ పెంపును ఆమోదించ లేని స్థితి ఏర్పడింది. ఇక, 2027 పునర్విభజన అనంతరం దీనికి చట్టబద్ధంగా మార్గం సిద్ధమవుతుంది. తెలంగాణలో 2023 జనాభా అంచనాల ప్రకారం రాష్ట్ర మొత్తం జనాభా దాదాపు 4 కోట్ల 35 లక్షలు. ఈలోపు హైదరాబాద్ మెట్రో ప్రాంత జనాభానే దాదాపు 1.1 కోట్లు తో ఉంది. శాసనసభ స్థాయిలో చూస్తే, ప్రస్తుతం ఉన్న 119 నియోజకవర్గాల సగటు జనాభా దాదాపు 3.65 లక్షలు. కానీ కొన్ని పట్టణ నియోజకవర్గాల్లో ఇది 5 లక్షలు దాటిన సందర్భాలున్నాయి, అటు పల్లెలోని నియోజక వర్గాల్లో మాత్రం 2 లక్షలకు లోపే ఉన్న ఉదాహరణలు ఉన్నాయి. ఈ అసమానతలను సరిదిద్దేందుకు, జనాభా సమానమైన నియోజక వర్గాలు ఏర్పరచడం అత్యవసరమవుతుంది. నియోజక వర్గాల సంఖ్యను 119 నుండి 153కి పెంచితే, ప్రతి నియోజకవర్గానికి సగటు జనాభా 2.85 లక్షల పరిధిలో ఉంటుంది. ఇది ప్రజలకు ప్రాతినిధ్యాన్ని మరింత సమీపంగా చేస్తుంది. పైగా ప్రస్తుతం రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా, కొన్ని జిల్లాల్లో మూడు నియోజక వర్గాలే ఉండగా, ఇతర జిల్లాల్లో ఏడు వరకు ఉన్నాయి. 153 నియోజక వర్గాలు ఏర్పడితే, జిల్లాల వారీగా నియోజకవర్గ పంపిణీ తారతమ్యం తగ్గే అవకాశముంది. పునర్విభజన తర్వాత కొత్త నియోజక వర్గాలు ఏర్పడే అవకాశమున్న ప్రాంతాలు – మేడ్చల్, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, నిర్మల్, జనగామ, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట మొదలైనవి. అలాగే జడ్చర్ల, కందుకూర్, బూదన్ పోచ్ంపల్లి, భువనగిరి, మిర్యాలగూడ, సిద్దిపేట, వంటి అభివృద్ధి చెందిన పట్టణాలు కొత్త నియోజక వర్గాలుగా మారే అవకాశముంది. పునర్విభజన వల్ల కలిగే లాభాలు అనేకం. ప్రథమంగా ప్రజలకు దగ్గరగా ఉండే ప్రజా ప్రతినిధులను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ పాలన మరింత సమర్ధవంతంగా మారుతుంది. ప్రజా అవసరాలు, అభివృద్ధి ప్రాధాన్యతలు త్వరగా ప్రభుత్వానికి చేరతాయి. వెనుకబడిన ప్రాంతాల సమస్యలు కూడా శాసనసభలో ప్రాధాన్యతతో చర్చకు వస్తాయి. పట్టణాలలోని వృద్ధి చెందిన మున్సిపాలిటీలకు ప్రత్యేక నియోజకవర్గ ప్రాతినిధ్యం లభిస్తుంది. ఇది మౌలిక సదుపాయాల విస్తరణకు తోడ్పడుతుంది. అయితే సవాళ్లు కూడా తక్కువగా లేవు. శాసనసభ స్థానాల పెంపుతో ప్రతినిధుల ఖర్చులు, సిబ్బంది, కార్యాలయ నిర్వహణ మొదలైనవి ప్రభుత్వంపై ఆర్థిక భారం కలిగిస్తాయి. అంతేగాక, కొత్త నియోజక వర్గాల సరిహద్దులు నిర్ణయించేటప్పుడు సామాజిక, భౌగోళిక, రాజకీయ కోణాలు పరస్పరంగా పోటీ పడే అవకాశం ఉంటుంది. దీనివల్ల కొన్నిచోట్ల ప్రజల నిరసనలు, సంఘర్షణలు తలెత్తే ప్రమాదం కూడా ఉంటుంది. రాజకీయంగా చూస్తే, స్థానాల పెంపుతో స్థానిక నేతల మధ్య పోటీ పెరగడం వల్ల పార్టీల అంతర్గత సమీకరణాలు మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా జరగాలి. కమిషన్ అందుబాటులో ఉన్న తాజా భౌగోళిక, జనాభా గణాంకాలను పరిగణనలోకి తీసుకుని ప్రజలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా నియోజక వర్గాలను పునర్విభజించాలి. రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, ప్రజలు ఈ ప్రక్రియను అంగీకరించి, భాగస్వామ్యం వహించాలి. 2027లో జరగబోయే ఈ పునర్విభజన తెలంగాణ రాజకీయ భవిష్యత్తుకు, పాలనా స్వరూపానికి గణనీయమైన మలుపును ఇస్తుంది. 153 శాసనసభ స్థానాలవైపు జరిగే మార్పు ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు మార్గం వేయ గలదు. ఇది తగిన సమయంలో, సమగ్రంగా, నిబద్ధతతో జరిగితే, తెలంగాణ ప్రజలకు ఇది మెరుగైన పాలనా వ్యవస్థకు నాంది అవుతుంది. ఈ పునర్విభజన ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రాధాన్యతను కల్పిస్తూ – గ్రామీణ, పట్టణ, వలస జనాభా ప్రాంతాలకు సమపాళ్లలో ప్రతినిధ్యం ఇచ్చే విధంగా సాగాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్య లక్ష్యాన్ని సాధించిన ఫలితం రావచ్చు.

# రాజకీయ దురంధరుడు పాములపర్తి

సమకాలీన రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని తదనుగుణంగా సానుకూల వాతావరణం ఏర్పరచుకుని పరిపాలన సాగించిన వాడే సమర్ధుడైన నాయకుడు కాగలడు అనేది అర్థశాస్త్ర రచయిత అయిన కౌటిల్యుడిగా పేరున్న చాణక్యుని అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకొని, తదనుగుణంగా నడుచుకొని బలం, బలగం లేకున్నా, దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేయ గలిగారు పి.వి. నరసింహారావు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా, నరసింహారావు కార్యదీక్షత, దార్శనికత ద్వారా ఖ్యాతి గడించారు. "పి.వి"గా లబ్ద ప్రతిష్టులైన ఆయన బహు భాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర కోవిదులు, "అపర చాణక్యుడిగా" పేరొందారు. ఆంధ్ర ప్రదేశ్ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్మాబాయి, సీతారామారావు దంపతులకు పి.వి జన్మించారు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలు పెట్టారు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండీ పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ "వందేమాతరం" గేయాన్ని పాడారు. తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆయనను బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుని ఇంట్లోనే ఉంటూ, 1940 నుండి 1944 వరకు ఎల్.ఎల్.బి చదివారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావుల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమం లోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నారు. 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి, రాష్ట్ర మంత్రిగా, ముఖ్య మంత్రిగా కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో, క్రమానుగతంగా ఉన్నత పదవులను, కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞులు ఆయన. కాంగ్రెస్ హయాంలో, పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని, తన చాకచక్యంతో చాణక్యనీతితో, పూర్తి కాలం నడిపించిన మేధావి. 1957 లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగు సార్లు గెలిచారు. 1962 లో మొదటిసారి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొంది, 62 నుండి 64 వరకు న్యాయ సమాచార మంత్రిగా, 64 నుండి 67 వరకు దేవాదాయ, న్యాయబీ 67 లో వైద్య ఆరోగ్య 68 నుండి 71 వరకు న్యాయ, సమాచార శాఖలను నిర్వహించారు. 77లో లోకసభకు ఎన్నికైనారు. జనవరి 1980 – జూలై 1984 కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రి జూలై 1984 – డిసెంబర్ 1984 కంద్ర హెూం శాఖమంత్రిబీ నవంబరు 1984 – ఫిబ్రవరి 1985 భారత ప్రణాళికా శాఖ మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జనవరి 1985 – సెప్టెంబరు 1985 కేంద్ర రక్షణ శాఖమంత్రి, సెప్టెంబరు 1985 – జూన్, 1988



కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిబీ జూలై 1986 – ఫిబ్రవరి 1988 కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖమంత్రిబీ జూన్ 1988 – డిసెంబర్ 1989 విదేశ వ్యవహారాల శాఖ మంత్రిబీ 1991 మే 29 – 1996 కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగాబీ జూన్ 1991 %–% 1996 మే 10 వరకు ప్రధానమంత్రిగా పని చేశారు. 71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. సీఎం పీఠం అధిష్టించగానే అసమ్మతి. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ – హైదరాబాదుల మధ్య తిరిగేందుకే ఆయనకు సమయం సరిపోయింది. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చింది ఆయనే. ఆ తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హనుమకొండ నుండి లోకసభకు ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలలో, టిడిపి పోటీ లేకుండా ఐదు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది, గిన్నిస్ రికార్డు సృష్టించి, పదవ లోకసభలో అడుగిడి, పలు శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజీవ్ హత్య కారణంగా 1991 లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే, దేశ 10వ ప్రధాన మంత్రి పదవి చేపట్టారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న వ్యవస్థను, తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని, "భారత ఆర్థిక సంస్కరణల పితామ హుడిగా" పేరొందిన మేధావి. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్కరణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక శాస్త్రవేత్త గా ఉన్న మన్మోహన్ సింగ్ ను, ప్రత్యేకించి పిలిచి, దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది. దేశాన్ని బంగారం తాకట్టు పెట్టాల్సిన స్థితి నుండి, సూపర్ పవర్ గా తేర్చి దిద్దడానికి పునాది వేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా మార్కెట్ సరళీకరణ ఆర్థిక విధానాన్ని రూపొందిం చారు. సంస్కరణల 1992 లో నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ తీవ్రవాదాన్ని అణచి వేసింది ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖులను అపహరించినప్పుడు, వారి డిమాండ్లను లెక్క పెట్టక బందీలను విడిపించిన ఘనత ఆయనదే. ఇజ్రాయెల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్థాన్ ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయటపెట్టి, ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండడం, పివి ప్రభుత్వం సాధించిన విజయమే. 1998లో వాజపేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలు పెట్టింది పీవీ ప్రభుత్వమే. ఆయన కాలంలోనే బాంబు తయారయింది. ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించారు. రాష్ట్ర విద్యా మంత్రిగా రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థ, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా నవోదయ విద్యాలయాలకు రూపకర్త అయినారు. 1973లో సీఎంగా భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి, పట్టణ పరిమితి చట్టాన్ని అమలు చేసిందీ పి.వి.నే. ప్రధానిగా ఆయన హయాంలో 1992 డిసెంబర్ 6 న అయోధ్యలో బాబరీ మసీదును కూలగొట్టిన సంఘటనలో పీవి వైఖరి వివాదాస్పదమైంది. ప్రధానిగా ఐదేళ్ళ పదవీకాలంలో అనేక అవినీతి ఆరోపణలను పివి ఎదుర్కొన్నారు. చివరి కేసులన్నీ వీగిపోయాయి. బహుభాషా పండితులు, 17 భాషలలో అలవోకగా మాట్లాడ గలిగిన మేధావి. 1940 లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాశారు. 1948 నుండి 51 వరకు కాకతీయ పత్రిక "సంపాదకునిగా" పని చేశారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విరచిత వేయి పడగలను, "సహస్ర ఫణ్" పేరుతో, హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు. 1968–74 మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. ఆయన రచనల్లో ప్రఖ్యాతి చెందినది "ఇన్సైడర్" అనే ఆత్మకథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాద మయింది. 1983 లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో, క్యూబా అధ్యక్షులు ఫిడేల్ ను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయతీ పరులు. చివరిదశలో కోర్టుల చుట్టూ తిరగడానికి సొంత ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి. నిజాం వ్యతిరేక పోరాట యుద్ధ తంత్ర నిపుణునిగా చివరకు స్వతంత్ర్య సముపార్జన దినం నాడు, 1947 ఆగస్టు 15 న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్న పోరాట యోధుడు. 2004 డిసెంబర్ 23 న తుది శ్వాస వదిలా రాయన. పి.వి. స్మృత్యర్ధం హైదరాబాదులో భారత దేశంలోనే అతిపెద్ద ఫ్లై ఓవర్ కు పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే అని పేరుపెట్టారు. శంషాబాద్ విమానాశ్రయం ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకొని దీనిని నిర్మించి, 19.10.2009 న ప్రారంభించారు. పివికి భారత రత్న అవార్డు ఇవ్వాలని సీఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తునే ఉన్నారు. శత జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించాలని కేసిఆర్ నిర్ణయించి, సీనియర్ నేత కేశవరావు అధ్యక్షతన కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసి, అనురించడం ద్వారా కేసిఆర్, తెలుగు జాతి మహెూన్నత వ్యక్తికి తగిన గౌరవం ఇవ్వడం ముదావహం.

# బీమా చైతన్యం... భవితకు ఆత్మవిశ్వాసం

ప్రతి సంవత్సరం జూన్ 28న నేషనల్ ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ డేను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా బీమా రంగంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ ప్రత్యేక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో బీమా యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పడం, భవిష్యత్తు ఆర్థిక భద్రత కోసం బీమా అవసరాన్ని తెలియ జేయడం. అనిశ్చితతలతో నిండిన ఆధునిక జీవన విధానంలో బీమా ఒక ఆర్థిక సాధనంగా కాకుండా, కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచంగా, మనసుకు భరోసానిచ్చే ఆశాజ్యోతిగా మారింది. బీమా అనేది భవిష్యత్తులో సంభవించే నష్టాలను, ప్రమాదాలను ఎదుర్కొనడానికి ఆర్థిక భద్రతను కల్పించే విధానము. బీమా పాలసీ తీసుకున్న వ్యక్తి నిర్దిష్టమైన మొత్తం ప్రీమియంగా చెల్లిస్తే, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం బీమా సంస్థ ఆర్థిక పరిహారం అందిస్తుంది. ఇది వ్యక్తిగత స్థాయిలోనే కాదు, కుటుంబం, వ్యవసాయం, వాహనం, ఆస్తి వంటి అనేక రంగాల్లో రక్షణ కల్పిస్తుంది. ఒకవేళ ఆర్థిక నష్టం జరిగినా, అది వ్యక్తి జీవన ప్రమాణాన్ని పూర్తిగా కూల్చి వేయకుండా అడ్డుకుంటుంది. బీమాపై సరైన అవగాహన లేని ప్రజల శాతం భారత దేశంలో ఇంకా అధికంగానే ఉంది. కొందరికి ఇది అవసరం లేదనిపిస్తుంది, మరికొందరికి ఖర్చు లాగా అనిపిస్తుంది. కొంతమంది బీమా పాలసీ తీసుకున్నా, దాని ప్రయోజనాలు ఎలా పొందాలో తెలియదు. ఈ నేపథ్యంలో బీమా అవగాహన దినోత్సవం అత్యంత ప్రాధాన్యంతో కూడుకున్నదిగా నిలుస్తోంది. ఈ రోజును పురస్కరించుకుని ప్రజలకు బీమా రకాలు, వాటి ప్రయోజనాలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలో, ఎలా నష్టపరిహారం పొందాలో వంటి అంశాలపై వివరంగా తెలియ జేయడం జరుగుతుంది. మన జీవితాల్లో అనేక అప్రమత్తతలు ఉండవలసిన అవసరం ఉంది. అనారోగ్యం, ప్రమాదం, పంట నష్టం, వాహన ప్రమాదం, ప్రకృతి విపత్తులు వంటి అనేక సంఘటనలు మనకు ఎదురవుతుంటాయి. ఇవి వచ్చినప్పుడు పెద్ద మొత్తంలో ఆర్థిక భారం ఎదురవుతుంది. అలాంటి సమయంలో బీమా ఉండటం వల్ల ఆ భారాన్ని స్వల్పంగా చేయవచ్చు. ఉదాహరణకు, ఓ చిన్న ఆరోగ్య సమస్యకు ఆసుపత్రి ఖర్చు లక్షల్లో చేరుతున్న తరుణంలో ఆరోగ్య బీమా ఉండటం ఎంతో ఉపశమనంగా మారుతుంది. అలాగే, కుటుంబ పోషకుడు అకస్మాత్తుగా మృతి చెందితే జీవిత బీమా వల్ల కుటుంబానికి ఆర్థికంగా కుంగిపోకుండా ముందుకు సాగేందుకు



తోడ్పడుతుంది. బీమా సేవల పరిధి రోజు రోజుకూ విస్తరిస్తున్నప్పటికీ, అందుబాటులో ఉన్న అన్ని రకాల బీమాలను ప్రజలు తెలుసుకోవడం ముఖ్యం. జీవిత బీమా, ఆరోగ్య బీమా, వాహన బీమా, గృహ బీమా, ప్రయాణ బీమా, పంట బీమా వంటి అనేక బీమా రకాలున్నాయి. ప్రతి ఒక్కటి ప్రత్యేక అవసరాలను తీర్చేందుకు రూపొందించ బడ్డది. ప్రతి వ్యక్తి తన అవసరాన్ని బట్టి సరైన పాలసీ ఎంచుకోవాలి. ఇది కేవలం బీమా సంస్థల పక్కనుండి వెళ్లిపోవడం కాదుబీ భవిష్యత్తు కోసం ముందస్తుగా వేసే భద్రతా అడుగు. బీమా రంగం భారత దేశంలో రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగి ఉంది. 1818లో ప్రారంభమైన ఈ రంగం 1956లో జీవ సంస్థలన్నింటినీ ఏకీకృతంగా "భారత జీవిత బీమా సంస్థ"గా కలపడం ద్వారా పునర్ వ్యవస్థీకృతమైంది. 1999లో బీమా నియంత్రణ అభివృద్ధి సంస్థ ఏర్పడి, ప్రైవేటు సంస్థలకు అవకాశం కల్పించడంతో బీమా మరింత విస్తృతమైంది. ప్రస్తుతం భారత జీవ బీమా సంస్థ, హెచ్.డి.ఎఫ్.సీ జీవ బీమా, ఎస్.బి.ఐ జీవ బీమా, ఐ.సి.ఐ.సి.ఐ ప్రమాద బీమా, న్యూ ఇండియా అష్యూరెన్స్ వంటి సంస్థలు ప్రజలకు విశ్వసనీయంగా సేవలందిస్తున్నాయి. ప్రభుత్వం కూడా సామాన్యులకు బీమా అందుబాటులో ఉండేలా అనేక ప్రజా పథకాలను అమలు చేస్తోంది. అందులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ప్రజలకు తక్కువ ఖర్చుతో గరిష్ట ప్రయోజనం అందించేలా రూపొందించ బడ్డాయి. ఇవి ప్రత్యేకించి నిరుపేదలకు, అసంఘటిత రంగాల్లో పనిచేసే వారికి, గ్రామీణ జనాభాకు అండగా నిలుస్తున్నాయి. ఇన్నాళ్లూ సంప్రదాయ పద్ధతుల్లో కొనుగోలు చేసిన బీమా ఇప్పుడు తంత్ర జ్ఞాన ఆధారిత రూపాన్ని సంతరించుకుంది. ఆధార్ ఆధారిత ధృవీకరణతో, చేతి ఫోనులో నుంచే పాలసీలు కొనుగోలు చేయడం, నష్టపరిహారం పొందడం సులభమైంది. పాలసీ బజార్, డిజిట్, ఆకో వంటి మాధ్యమాల ద్వారా బీమా తీసుకోవడం ఎంతో వేగవంతమైన ప్రక్రియగా మారింది. ఇవి కొత్త తరానికి వినూత్నమైన అవకాశం. బీమా ఉండటం ఎంత ముఖ్యమో, దానిని సక్రమంగా ఉపయోగించు కోవడమూ అంతే ముఖ్యం. పాలసీ నిబంధనలు పూర్తిగా చదవడం, అవసరమైన ఆధారాలు సమకూర్చు కోవడం, ప్రమాదం జరిగిన వెంటనే సంస్థకు సమాచారం ఇవ్వడం వంటి అంశాలు ప్రతీ పాలసీ దారుడికి తెలియాలి. అప్పుడే నష్ట పరిహారం పొందే ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిగా ప్రయోజనం పొందవచ్చు. ఈ నేషనల్ ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ డే మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది %–% బీమా ఉండటం అనేది శుభ సూచకం. అది భయానికి కాదు, భరోసాకు సంకేతం. అది వ్యయానికి కాదు, సంక్షేమానికి సూచిక. మన జీవితంలో ఒక్క అవకాశం తప్పితే జీవితం మారిపోతుంది. అలాంటి సంధిలో బీమా మన కుటుంబానికి నమ్మకమైన నీడలాంటిది. ఈరోజు మనకు ఆదర్శనంగా ఉండాలి. మన కుటుంబం భవిష్యత్తు కోసం, మన పిల్లల భద్రత కోసం, అనుకోని సంఘటనల్లో ఆర్థిక పరంగా వెనుక పడకుండా ఉండేందుకు బీమా తీసుకోవడం మంచి నిర్ణయం. ప్రతి ఒక్కరూ కనీసం ఒక జీవ బీమా లేదా ఆరోగ్య బీమా పాలసీతో తమ భవిష్యత్తును భద్ర పర్చుకోవాలి. అదే నిజమైన తెలివైన నిర్ణయం. బీమా లేదు అంటే భద్రతా లేదు. బీమా ఉన్న చోటే భరోసా ఉంటుంది. కనుక ఈరోజే బీమా గురించి తెలుసుకోండి. మీ అవసరానికి తగిన పాలసీ ఎంచుకోండి. మీ జీవితాన్ని, మీ కుటుంబాన్ని సురక్షితంగా, సంతోషంగా గడపండి.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జూలై 17న చేపట్టబోయే రైల్ రోకోకు సంపూర్ణ మద్దతు

**తెలంగాణ ఎంబిసి సంక్షేమ సమితి,మహాత్మ పూలే యువ మంచ్..**



**నాంపల్లి, హైద్రాబాద్,జూన్27(సూర్యరేఖ)**రాష్ట్ర శాసనసభ,శాసన మండలిలో పాస్ అయిన బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకుండా తాత్సారం చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జూలై 17న చేపట్టబోయే రైల్ రోకో కార్యక్రమానికి తెలంగాణ ఎంబిసి సంక్షేమ సమితి, మహాత్మ పూలే యువ మంచ్,లు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తెలంగాణ ఎంబిసి సంక్షేమ సమితి అధ్యక్షులు బెక్కం వెంకట్,మహాత్మ పూలే యువ మంచ్ అధ్యక్షులు కే.గురుచరణ్ సభ్యుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు లేఖను అందజేశారు.ఈ సందర్భంగా వెంకట్ గురుచరణ్,లు మాట్లాడుతూ...జూలై 17న కల్వకుంట్ల కవిత బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకుండా తాత్సారం చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి తీసు కున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింద న్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం చేసే ఏ పోరాటానికైనా అండగా ఉంటామని,జూలై 17న చేపట్టే రైల్ రోకో కార్యక్రమానికి తమ తమ సంస్థల పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు.

# భారత ప్రజాస్వామ్యంలో అత్యంత చీకటి అధ్యాయం కాంగ్రెస్ ఎమర్జెన్సీ

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎన్వి ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్**



**కామారెడ్డి,జూన్ 27(సూర్యరేఖ)** భారత ప్రజాస్వామ్యంలో అత్యంత చీకటి అధ్యాయం కాంగ్రెస్ ఎమర్జెన్సీ అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆక్రందనల దృశ్యమాలిక ఎగ్జిబిషన్ నిర్వహించారు.అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన కామారెడ్డి జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే ఎన్వి ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ...1975లో కాంగ్రెస్ పార్టీ అత్యవసర పరిస్థితి విధించి నేటికి 50 సంవత్సరాలు పూర్తయిందన్నారు.ఇది భారత ప్రజాస్వామ్యంలో అత్యంత చీకటి రోజని ఎమర్జెన్సీ పేరుతో రాజ్యాంగాన్ని తుడిచిపెట్టారని, ఎంతో మందిని జైల్లో పెట్టి మీడియా నోరు మూయించి ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారని ఆరోపించారు. ఇవన్నీ ఒకే కుటుంబాన్ని అధికారంలో ఉంచడానికి మాత్రే చేసినవని,తమ కుర్చీని కాపాడుకోవడానికి దేశాన్ని జైల్లో పెట్టిన వారిని ఎప్పటికీ సమాజం మర్చిపోదన్నారు. ఎమర్జెన్సీ గ్రహణం స్వాతంత్ర్య భారత చరిత్రలో చీకటి అధ్యాయం అని,ప్రజాస్వామ్య పునాదులను కదిలించడానికి నాటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతగా వ్యవహరించిన తీరు అత్యంత దౌర్భాగ్యం అని అన్నారు.భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ,పౌర హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు సాగిన నియంతృత్వ,నిరంకుశ ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడిన వీరులందరికీ జోహార్లు అని తెలిపారు.అతిథిగా హాజరైన బీజేపీ గిరిజన మోర్చరాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ...జూన్15,1975 ప్రజాస్వామ్యాని కి పాతరేసి,నియంతృత్వం రాజ్యమేలిన రోజని, దేశమంతా అధికార దాహమనే చీకటితో నిండిన రోజు స్వాతంత్ర్యాన్ని కాలరాసి,రాక్షసత్వం రాజ్యమేలిన రోజు వ్యక్తి స్వేచ్ఛకు సమాధి కట్టి రాజ్యాంగాన్ని పరిహసించిన రోజు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధించిన "ఎమర్జెన్సీ" భారత దేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిల్చిన దుర్దినం అని ఎమర్జెన్సీ ఎత్తివేయుటకు పాటుపడి రాజ్యాంగ విలువలను కాపాడుటకు జైళ్లలో మగ్గిన ఎందరో మహనీయుల సేవలను స్మరించు కుంటూ రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం అని పిలుపునిచ్చారు. అనంతరం ఎమర్జెన్సీ కాలంలో ఉద్యమంలో పాల్గొన్న రంజిత్ మోహన్ రాజిరెడ్డి లను సన్మానించడం జరిగింది.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు





**నియోజకవర్గంలోని ఎస్సీ,మైనార్టీల అభివృద్ధికి సహకరించాలని కోరిన నేతలు..**

**ఉప్పల్,జూన్27(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన,మైనారిటీ సంక్షేమంశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పదవి స్వీకారం చేపట్టిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని ఎస్సీ, మైనారిటీ అభివృద్ధికి సహకరించవలసిందిగా నాయకులు మంత్రిని కోరారు.మంత్రిని కలిసిన వారిలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,గడ్డం రవికుమార్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు,ఏ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళిగౌడ్ మాజీ,ఏఐవైసీ నేషనల్ కో-ఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బౌరంపేటకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రేటర్ హైదరాబాద్ విశ్వకర్మ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి,తదితరులు ఉన్నారు.

## శ్రీరాఘవేంద్ర టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన ఎంపీఆర్..

**ఉప్పల్,జూలై 27(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ మెయిన్ రోడ్డులో శ్రీరాఘవేంద్ర టిఫిన్ సెంటర్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.శుక్రవారం జరిగిన టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎంపీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో యజమానులు సి. ప్రదీప్ రాజు,సి మధుసూదన్ రాజు,సందీప్ రాజు,వలపు శ్రీకాంత్ యాదవ్,బులెట్ అశోక్,నరేష్ ముదిరాజ్,డిల్లీ చంద్రశేఖర్ రెడ్డి,వంశీగౌడ్,ఇతరులు పాల్గొన్నారు.



## అమ్మోరు తల్లీకి ప్రజలు ఏకాగ్రతతో పూజలుచేసి, అమ్మవారి కరుణ కటాక్షాలు పొందాలి..

**పట్లూరి రఘు**



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 27(సూర్యరేఖ)** ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా గోల్కొండ శ్రీజగదాంబికా అమ్మవారికి తొలిబోనం సమర్పించిన శుభ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు పట్లూరి రఘు మాట్లాడుతూ...ఈ మాసం అంత ప్రజలందరూ భక్తిశ్రదలతో తమ తమ బస్తీలో,కాలనీలో అమ్మోరు తల్లీకి బోనాలు సమర్పించి,ఏకాగ్రతతో పూజలుచేసి అమ్మవారి కరుణ కటాక్షాలు పొంది,సుఖ శాంతులతో,ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటు న్నామని అన్నారు.కార్వాన్ డివిజన్ అధ్యక్షులు పట్లూరి రఘు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రగతినగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,జూన్27,(సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.సైనిక్ పురిలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.కాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ,రోడ్లు,వర్షపు నీరు తదితర సమస్యల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.సమస్యలపై చర్చించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రగతినగర్ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించి పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,వెంకట్ రావు, కృష్ణమూర్తి,బుచ్చిరెడ్డి,జగదీశ్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్ యాదవ్,శివ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా అడ్వకేట్ వెంకటేశ్



**రాజేంద్రనగర్,జూన్27(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపి)గా శంషాబాద్ మండల పరిధిలోని చిన్నగోల్కొండ గ్రామానికి చెందిన చెందిన అడ్వకేట్ రామగల్ల వెంకటేశ్ నియామకం అయ్యారు. శుక్రవారం శంషాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిలో తన సేవలను గుర్తించి రాజేంద్రనగర్ కోర్టు ఏజీపీగా నియమించినందున ధ్యన్యవాదాలు తెలిపారు.తన వద్దకు వచ్చిన కేసులను వాదించి బాధితులకు న్యాయం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. అడ్వకేట్ రామగల్ల వెంకటేశ్ స్వగ్రామం శంషాబాద్‌లోని చిన్నగోల్కొండ. అడ్వకేట్‌గా గత 18 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నట్లు వివరించారు. తన సేవలను గుర్తించిన రాజేంద్రనగర్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించినట్లు చెప్పారు.గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించడంతో స్నేహితులు,న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# గుడిమల్కాపూర్ వ్యవసాయ కూరగాయల హెూల్ సేల్ మార్కెట్ యార్డులో రిటైల్ అమ్మకాలు ఆపండి





**లేనిచో మేము కూడా రిటైల్ అమ్మకాలు కొనసాగిస్తాం..**

**నాంపల్లి, హైద్రాబాద్, జూన్27(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ వ్యవసాయ కూరగాయల హెూల్ సేల్ మార్కెట్ యార్డులో 100 కేజీలు,60కేజీల బస్తాలు కోసి 2,3,5,10 కేజీలను ప్లాస్టిక్ కవర్లలో ప్యాకేజీ చేసి చిల్లర వ్యాపారం చేస్తున్న కారణంగా హెూల్ సేల్ మార్కెట్ యార్డులో కూరగాయలు కొని రిటైల్ మార్కెట్ లో అమ్ముకునే వారి పొట్ట కొడుతున్నారని రిటైలర్స్ ఇన్ గుడిమల్కాపూర్ విజిటెబుల్ మార్కెట్ యార్డ్ (న్యూబీఆర్ అంబేద్కర్ విజిటెబుల్ మార్కెట్ యార్డ్) గుడిమల్కాపూర్ హెూల్‌సేల్ వెజిటబుల్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల జైరాజ్,ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్ గౌడ్ బృందం ఆందోళన వ్యక్తం చేసింది. హెూల్ సేల్ మార్కెట్ యార్డులో బస్తాలు కోసి 2,3,5,10 కేజీలను ప్లాస్టిక్ కవర్లలో ప్యాకేజీ చేసి చిల్లర చేయమని వ్రాతపూర్వకముగా కమీషన్ ఏజెంట్లు వ్రాసి ఇచ్చినారని తెలిపారు. ఈ అంగీకారమును కొల్లగొడుతూ గత 8 సం।।ల నుండి యదేచ్ఛగా కమీషన్ ఏజెంట్లు హమ్మాలీలు ఇతర సభ్యులు చిల్లర కూరగాయల వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని గుడిమల్కాపూర్ వ్యవసాయ కూరగాయల హెూల్ సేల్ మార్కెట్ యార్డు పూర్వ ఛైర్మెన్ కు11అక్టోబర్ 2023న ప్రస్తుత ఛైర్మెన్ కు26 మార్చి2025న లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని,ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ నెల29 తేదీ వరకు అధికారులు స్పందించకుంటే మేము కూడా 30 తేదీన హెూల్ సెల్ మార్కెట్లో రిటైల్ అమ్మకాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ విషయమై తమకు భద్రత కల్పించాలని కోరుతూ గుడిమల్కాపూర్ పోలీస్ అధికారులకు వినతి పత్రం ఇవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొహమ్మద్ సాబెరొద్దీన్ కోశాధికారి టి.మదన్ సింగ్ తో పటు భారీ సంఖ్యలో చిరు వ్యాపారాలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై కార్యాలయం ముందు ధర్నా





**అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు వ్వాలని సిపిఎం డిమాండ్..**

**ఉప్పల్,జూలై 27(సూర్యరేఖ)**అర్హులైన వారందరి కీ రేషన్ కార్డులు ఇవ్వాలని, దళారులను అరిక ట్టాలని రేషన్ షాపులలో సరుకులను సక్రమంగా అందజేయాలని,రేషన్ బియ్యం అమ్ముకుంటున్న రేషన్ షాపులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉప్పల్ సివిల్ సప్లై కార్యాలయం ముందు ఉప్పల్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఏఎస్ఓ సంధ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే.వెంకన్న,సర్కిల్ కమిటీ సభ్యులు ఊర్మిళ,పద్మ, గుంటోజు భీష్మాచారి ఉపేందర్ వై.వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు వెంకటేష్,మురళీమోహన్, వసంతరావు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ డివిజన్ లో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎస్.ఈ.అశోక్ రెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్





**చిలుకానగర్ డివిజన్ లో శరవేగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు..**

**ఉప్పల్,జూన్27(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఎస్.ఈ.అశోక్ రెడ్డితో కలిసి డివిజన్లోని పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించడం జరిగింది. బ్యాంక్ కాలనీలో రూ. 70లక్షలతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు పెద్ద బండ రాళ్లు రావడంతో పనులు మెల్లగా సాగుతున్నాయని,త్వరత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. అదేవిధంగా మల్లికార్జున్ నగర్ కాలనీలో హైకోర్టు కాలనీ నాచారం చెరువు నుంచి వచ్చే స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ తరచుగా మ్యాన్ హెూల్స్ పొంగుతున్నదని,ఇళ్లల్లోకి నీళ్లు చేరుతున్నాయని, ప్రత్యామ్నాయ మార్గం ద్వారా చెరువు నీళ్లు ఇళ్లల్లోకి రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల ఈ.ఈ. హరిలాల్,డి.ఈ.వెన్నెల గౌడ్, ఏ.ఈ. రాధిక, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్ రామాంజనేయులు ఫారూఖ్ అశోక్ చారి, సుందర్ షఫీ,సంతోష్,సంతోష్ రెడ్డి,ఆటో బాలు, శ్యామ్ బంటి గౌడ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ..



**నిజాంపేట,జూన్27(సూర్యరేఖ)**మండల పరిధిలోని కాసింపూర్ గ్రామానికి చెందిన ధరావత్ లక్ష్మి,కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ ఏఈ సంధ్య,కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,లు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు లౌద్యరామచందర్ నాయక్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రాజునాయక్,తదితరులు పాల్గొన్నారు.

## షామీర్ పేట్ నర్సింహరెడ్డి భౌతికకాయానికి ఎంపీఆర్ నివాళి..



**ఉప్పల్,జూన్27(సూర్యరేఖ)** ఉప్పల్ కు చెందిన షామీర్ పేట్ నర్సింహ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి నర్సింహరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. షామీర్ పేట్ నర్సింహరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## త్రాగునీటి సరఫరాలో ప్రెషర్,సమయం కుదుంపుతో కార్వాన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు..

పడాల అనంత కృష్ణ.



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్27(సూర్యరేఖ)**కార్వాన్ లోని పలు ప్రాంతాలలో లోపేషర్ త్రాగునీటి సరఫరా వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బీజేవైఎం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శివ,శంకర క్రాంతి సేవ సమితి అధ్యక్షులు పడాల అనంత కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జలమండలి కార్వాన్ సెక్షన్ జనరల్ మేనేజర్ శ్రీనునాయక్ ను కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఈ మధ్య కార్వాన్ పలు ప్రాంతలల్లో త్రాగునీటి సరఫరా సక్రమంగా లేక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా పడాల అనంత కృష్ణ మాట్లాడుతూ...గత కొన్ని రోజులుగా కార్వాన్ లోని పంచ్ భాయ్ అల్వా,మార్కండేయ భవన్ వీధి,శివాలయం లేన్,క్రాంతి భవన్ వెనక భాగం,కామాన్ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా సమయం చాలా తగ్గిచ్చి త్రాగునీటి సరఫరా సమయంలో కూడ తక్కువ ప్రెజర్ ఉండటంతో ప్రజలు నీటిని పట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించి,త్రాగునీటి సరఫరాను సాధారణ స్థితికి తీసుకువచ్చి,సరఫరా సమయాన్ని పునరుద్ధరించాలని జీయంను కోరడం జరిగిందని పడాల అనంత కృష్ణ తెలిపారు.

## పిపడ్ పల్లి గ్రామానికి కొత్త బస్సు సౌకర్యం కల్పించిన డిపో మేనేజర్ స్వామి





**అందోల్,జూన్27(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పీపడ్ పల్లి గ్రామ ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని జహీరాబాద్ డిపో మేనేజర్ స్వామి బస్సును పునరుద్ధరించటం జరిగింది. వారికీ పిపడ్ పల్లిగ్రామ ప్రజలు డిపో మేనేజర్ స్వామికి ధన్యవాదాలు తెలిపారు. పీపడ్ పల్లి ప్రజలు,బస్సు డ్రైవర్ వినోదయ్య,కండక్టర్ హన్మంతు,లను పీపడ్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అమృత్,గ్రామ పెద్దలు వెంకట్, సంజీవయ్య,గ్రామ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే రాత్రి సమయంలో కూడా బస్సు సౌకర్యం కేటాయించాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..





**నిజాంపేట,జూన్27(సూర్యరేఖ)** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.నిజాంపేట మండలం వెంకటాపూర్(కె) గ్రామానికి చెందిన కుక్కుదు ఎల్లవ్వకు రూ.60 వేల సీఎంరిలీఫ్ ఫండ్ మంజూరు కాగా శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి చెక్కును అందించారు.అలాగే నందిగామకు చెందిన టంకరి కుమార్,సీఎం రిలీఫ్ ఫండ్ ను అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోగ్రామ అధ్యక్షులు కాశ రాజేశం అంజిరెడ్డి,మధుసూదన్ రెడ్డి, ఆకుల బాలయ్య భాస్కర్ గౌడ్,ఋషికేష్, లింగస్వామి చందు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు

**మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం..**

**మైలార్ దేవ్ పల్లి సీఐ నరేందర్**



**రాజేంద్రనగర్,జూన్27(సూర్యరేఖ)** యువత మత్తు పదార్థాలతో జీవితాలను చిత్తు చేసుకోకూడదని మైలార్ దేవ్ పల్లి సీఐ నరేందర్ అన్నారు.అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ మండల తెలంగాణ రికగ్నైజేషన్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రెస్మా)ఆధ్వర్యంలో మధుబన్ కాలనీ కాకతీయ పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థులు మత్తు పదార్థాలు వినియోగిస్తే జరిగే నష్టాలను గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ నరేందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత ప్రస్తుతం చెడు వ్యసనాలకు అలవాటు పడి మత్తు ఇచ్చే గంజాయి, డ్రగ్స్,మద్యం వంటి ఇతర పదార్థాలకు అలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారన్నారు.ఎట్టి పరిస్థితిలో మత్తు పదార్థాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఎక్కడైనా డ్రగ్స్ గంజాయి వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిస్తే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు ప్రజలు,యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు.మత్తు మానవత్వాన్ని మింగేస్తుందన్నారు.సమాజంలో మత్తు వ్యసనం రోజురోజుకు పెరుగుతోందని,మత్తు వ్యక్తిని శారీరకంగా,మానసికంగా కుంగదీయడంతో పాటు ఆర్థికంగా నష్టపరుస్తుందని అన్నారు. మానవ జీవితానికి డ్రగ్స్ అత్యంత ప్రమాదకర మని, కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుందని హెచ్చరించారు. వ్యవసనాలకు బానిస కావొద్దని సూచించారు. రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ...మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకుండా ఉంటేనే తమ భవిష్యత్తు బాగుంటుందని,బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.అనంతరం మధుబన్ కాలనీ చౌరస్తాలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు సత్యకుమార్,విశ్వనాథ్ రెడ్డి,ట్రెస్మా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి భీమ్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి జిల్లా కోశాధికారి మల్లెల శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి బాబురావు,ఎస్.హెచ్ కాన్సెప్ట్ స్కూల్, నారాయణ హైస్కూల్,కాకతీయ హైస్కూల్,భవిష్య హైస్కూల్,విజేత స్కూల్,రాఘవేంద్ర హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించిన మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్





**ఉప్పల్,జూన్27(సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ మున్సిపల్,జలమండలి అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించారు. కాలనీలో డ్రైనేజ్ పొంగి పొర్లుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకొని వెంటనే అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించారు.సూర్యనగర్ కాలనీ రోడ్డు ప్యాచ్ వర్క్ లు చేయాలని,వాటర్ బోర్డు ఏఈ.శ్రీరాజ్ కి డ్రైనేజీలు పొంగిపొర్ల కుండా చూడాలని, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి రోడ్డు ప్యాచ్ వర్క్ లో త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్ మల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్ జాంట్ సెక్రటరీ శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి,కాలనీ వాసులు సూర్ణం రాజేష్ బ్యాంక్ కాలనీ అధ్యక్షులు రవియాదవ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్ రాజేష్ ప్రశాంత్,రాజు పాల్గొన్నారు.

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను సజ్జనులుగా అభివర్ణించిన దేవర రాజేశ్వర్..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్27(సూర్యరేఖ)** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అరుదైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని ప్రముఖ వ్యాపారవేత్త,సంఘ సేవకులు,శ్రీకన్య ఉన్నత పాఠశాల సలహాదారు దేవర రాజేశ్వర్ అన్నారు.బండారు దత్తాత్రేయను దేవర రాజేశ్వర్ మర్యాదపూర్వకంగా కలువగా దత్తాత్రేయ తన జీవిత చరిత్ర మీద రచించిన"ప్రజల కథే నా ఆత్మకథ" అను పుస్తకాన్ని రాజేశ్వరరావుకు అందించారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ. రాజకీయాలు పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలతో అనుబంధాలు పెనవేసుకునే నిఖార్సయిన ప్రజా నాయకులు దత్తాత్రేయ అని,సజ్జనులుగా దత్తాత్రేయను దేవర రాజేశ్వరరావు అభివర్ణించారు.కుల,మతాలకు అతీతంగా సబ్బండ వర్గాలకు ఆమోదయోగ్యమైన గొప్ప ఆత్మీయత ఆయన సొంతమని కొనియాడారు.యువకుల నుంచి వృద్ధుల వరకు దత్తాత్రేయ జీవితం ఒక పాఠం అని అన్నారు.ప్రతిఒక్కరు ఆయన నుండి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని చెప్పారు.వినయం, విధేయత సౌమ్యం దయాగుణం ఎల్లప్పుడూ అందరి క్షేమం గురించి ఆలోచించడం వంటి లక్షణాలు దత్తాత్రేయని శిఖరాగ్రంలో నిల్చోబెట్టాయని రాజేశ్వరరావు కొనియాడారు.ఎంత ఎత్తుకు ఎదిగినా ఎన్ని ఉన్నత పదవులు పొందినా దత్తాత్రేయకు తన ప్రజల పట్ల అంతే ఉన్నతంగా ఉందని,అందుకే ఆయన గవర్నర్‌గా కాకుండా అందరికీ "దత్తన్న"గానే కొనసాగుతున్నారని అన్నారు.గవర్నర్‌గా ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ముఖ్యమైన సందర్భాలలో అందరికీ శుభాకాంక్షలు పంపే ఏకైక వ్యక్తిత్వం దత్తాత్రేయదని రాజేశ్వరరావు గుర్తు చేశారు.ఆయన వ్యక్తిత్వాన్ని,గొప్ప మనసును సరళతను మంచితనాన్ని తాను ఎప్పటికీ ఆరాధిస్తానని దేవర రాజేశ్వర్ చెప్పారు.

## గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల ముందస్తు అరెస్టులు..



**నిజాంపేట,జూన్27(సూర్యరేఖ)**మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెక్రటరియేట్ వెళ్తున్న కార్మికులను ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని కోరారు.ఈ కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులు దేవుని రాజు,ఏసు,బత్తుల రాములు,కొమ్మట రవి,తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**నిజాంపేట,జూన్27(సూర్యరేఖ)**మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన వల్లకాటి శ్రీనివాస్ అకాల మరణం చెందాడు.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు రాజేందర్ బాల్ నర్స్ ముత్యాలు రమేష్ లక్ష్మణ్ సత్య రాములు, వెంకటస్వామి పోశెట్టి,స్వామి దుబ్బరాజం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి అండగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్..



**మందమర్రి,జూన్ 27(సూర్యరేఖ)** మందమర్రి పట్టణం పాత బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఫోటో వీడియో గ్రాఫర్ మామిడాల మధుకర్ ను తోటి పట్టణ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మధుకర్ కు శుక్రవారం అసోసియేషన్ సభ్యులు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించి బాధితునికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు బాధితుడిని పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ మధుకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్యగౌడ్,పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్ కోశాధికారి బద్రి సతీష్,గౌరవ సలహాదారులు నక్క తిరుపతి,జాడి ముకుందం, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్,ఉపాధ్య క్షులు లక్కిరెడ్డి అనిధర్ రెడ్డి,ఆర్ సుజిత్,నక్క పవన్, ప్రచార కార్యదర్శి కందుకూరి శ్రీకాంత్,మాజీ ఉపాధ్యక్షులు విక్టరీ అశోక్,బాసం అంజి,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం..



**రామయంపేట,జూన్ 27(సూర్యరేఖ)** రామాయంపేటలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే రోహిత్ రావుకు కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. రామాయంలో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ప్రిన్సిపల్ కలిసి విన్నవించారు.ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో విద్యార్థులకు అనుగుణంగా గదులు సరిపోవడం లేదని,ప్రస్తుతం ఆర్డిఓ కార్యాలయానికి కేటాయించిన భవనంలో తరగతులు కొనసాగుతున్నారు.భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని విన్నవించారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి నిర్మాణానికి యువత చేయూతనివ్వాలి





**శివంపేట,జూన్27 (సూర్యరేఖ)**శివంపేట మండలం కొత్తపేట శివారులోని గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అవగాహన 2కెరన్ ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణం మాట్లాడుతూ... డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని,నేటి యువత రేపటి భావి భారత పౌరులని వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు.దీనిని గుర్తించి,దీని వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని,డ్రగ్స్ తో పాటు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని సూచించారు.చెడు అలవాటుల వల్ల ఆలోచన శక్తి నశిస్తాయని,విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ చాలా కీలకమని ఎట్టి పరిస్థితి లోను వాటిని కోల్పోద్దని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమ ముఖ్యనిర్వాహకులు విభాగ అధిపతి డాక్టర్ కల్లూరి సతీష్ కుమార్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ...ప్రస్తుత యువత మధక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్ రహిత సమాజానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓ ఆనంద్, కళాశాల సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు,పోలీస్ సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు ఘనంగా సన్మానం



**మందమర్రి,జూన్ 27(సూర్యరేఖ)**సింగరేణిలో విధులు నిర్వహించి ఈ నెల 30న పదవి విరమణ పొందనున్న అధికారులను సింగరేణి ఏరియా జీఎం జి.దేవేందర్ ఘనంగా సన్మానించారు. శనివారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జిఎం.సుశాంత్ సాహూ,జిఎం కార్పొరేట్ సోలార్ జానకిరామ్,లను వేరు వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.అనంతరం ఏరియా జిఎం మాట్లాడుతూ...ఏరియాలో నిర్వహిస్తున్న అధికారులకు పదవి విరమణ అనివార్యం అని అన్నారు. పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.విజయ్ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్,ఎస్ఇ ఐఈడి కె కిరణ్ కుమార్,డీజీఎం ఎఫ్ ఎ ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్,పర్చేస్ అధికారి బాబు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్,కేటీఆర్‌కు శిక్ష పడాల్సిందే. కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**కేసీఆర్,కేటీఆర్ జైలుకు వెళ్లాలి..**
**ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతాం**



**రాజేంద్రనగర్,జూన్27(సూర్యరేఖ)**ఫోన్ ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందు కు నాపై తప్పుడు కేసులు పెట్టారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు.ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు కేసీఆర్,కేటీఆర్ జైలుకు వెళ్లాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.గతంలో నాఫోన్ చాలాసార్లు ట్యాప్ అయింది..ఫోన్ ట్యాపింగ్ పై నేను గతంలో ఫిర్యాదు చేశానని ఆయన వివరించారు.ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్,కేటీఆర్ కు శిక్షపడాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు విచారణ వేగవంతం చేశారు.ప్రభాకర్ రావు,ప్రణీత్ రావుల విచారణలో కీలక ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే వేల సంఖ్యలో ఫోన్లు ట్యాపింగ్ చేసినట్టు గుర్తించారు.సిట్ బృందం ఫోన్ ట్యాపింగ్ బాధితుల స్టేట్‌మెంట్‌ల ను రికార్డ్ చేస్తుంది.ప్రభాకర్ రావు టీమ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 మంది నాయకుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి




**వర్షాకాలం నేపథ్యంలో బన్సీలాల్ నగర్‌లో ఫాగింగ్..**
**రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్**

**రాజేంద్రనగర్,జూన్27(సూర్యరేఖ)** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.అన్ని డివిజన్లలో ఫాగింగ్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించిన అధికారులు మొదటగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రీపురం వార్డు బన్సీలాల్ నగర్ లో ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. సీజనల్ వ్యాధుల వల్ల వ్యాపించే వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యలుగా ఫాగింగ్ చేపట్టామన్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వచ్చే మూడు నెలలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల భారీ నుంచి ప్రజలకు రక్షణ కల్పించేలా చొరవ చూపడం జరుగుతుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్ తెలిపారు.ఫాగింగ్ నిర్వహించడం ద్వారా దోమలను అరికట్టడం జరుగుతుందన్నారు. సమీక్షించారు.వర్షాకాలం నేపథ్యంలో దోమలతో వచ్చే మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,తాగు నీరు కలుషితం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. దోమల వ్యాప్తిని తగ్గించేందుకు ఖాళీ టైర్లు,కొబ్బరి చిప్పలు,ఇతర చోట్ల నీరు నిలువకుండా ఉండేలా వారంలో ఒక రోజు డ్రై డే చేపట్టాలని ప్రజలకు సూచించారు. ప్రతి రోజు ఎక్కడ ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఫాగింగ్ ప్రక్రియను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.దోమల వల్ల వచ్చే ఇతర వ్యాధుల వల్ల ప్రజలెవరూ అనారోగ్యానికి గురికావొద్దని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా తమ ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని..అప్పుడే సీజనల్? వ్యాధులను అరికట్టవచ్చని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

### అక్రమ రిజిస్ట్రేషన్ లపై చర్యలు తీసుకోండి.. ఎమ్మెల్యే కు వినతి



**రామాయంపేట,జూన్ 27(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని 1597 సర్వే నెంబర్లో బీడీ కార్మికులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పట్టాలకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీడీ కార్మికులు,ముదిరాజ్ సంఘం నాయకులు,యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతిపత్రం సమర్పించారు.
శుక్రవారం ఆయన రామాయంపేటకు వచ్చిన సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు.ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇంటి నిర్మాణం చేపట్టి ఇస్తామని ప్రకటించడంతో అప్పట్లో శీలం సిద్ధారెడ్డి వద్ద రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వం నుండి పట్టాలు పొందడం జరిగిందని తెలిపారు.రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వానికి ఇచ్చిన భూమిని రికార్డుల నుండి తొలగించకపోవడంతో సిద్ధారెడ్డితో పాటు అతని కుమారుడు శీలం సుభాష్ రెడ్డి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ వారి నుండి లక్షలాది రూపాయలు తీసుకుని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలిపారు.దీంతోపాటు పెద్దమ్మ మల్లికార్జున దేవాలయాలకు అమ్మిన భూమిపై కూడా తమను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

### నక్ష రోడ్డుకు సహకరించిన తాహసిల్దార్ కి ప్రత్యేక అభినందనలు..



**శివంపేట,జూన్27(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని కొంతాన్ పల్లి గ్రామంలో వెంచర్ల పేరుతో అక్రమంగా భూమిని ఆక్రమించి కరీం కుంట పొలాలకు వెళ్లే మార్గాన్ని నిలిపివేసినందుకు స్థానిక రైతులు శివంపేట తాహసిల్దార్ కి ఫిర్యాదు చేయగా రెవెన్యూ సిబ్బంది,స్థలాన్ని పరిశీలించి అక్రమంగా భూమిని కబ్జా చేసుకున్న వారికి నోటీసులు జారీ చేసి రైతుల పంట పొలాలకు వెళ్లే మార్గంలో రోడ్డు వేయించారు.ఎన్నో రోజుల నుంచి తమ పొలాలకు రోడ్డు మార్గం గురించి సహకరించిన శివంపేట తాహసిల్దార్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి..

**కైలాస్ శ్రీనివాసరావు**



**కామారెడ్డి,జూన్ 27(సూర్యరేఖ)**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ సూచన మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గ అబ్జర్వర్ వేణుగోపాల్ యాదవ్,నాగుల సత్యనారాయణ గౌడ్,తోపాటు ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్,లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### బెల్లంపల్లి ఎమ్మెల్యేను సన్మానించిన దేవుడు సిమెంట్ ఫ్యాక్టరీ ప్రెసిడెంట్



**బెల్లంపల్లి,జూన్27(సూర్య రేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామిని అదానీ సిమెంట్ దేవపూర్ ప్రెసిడెంట్,మ్యానుఫ్యాక్చరింగ్ సత్యాబ్రత శర్మ,హెచ్ఆర్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వినోద్ వెంకటస్వామిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెడ్ చిత్ వన్ బోరే,యునైటెడ్ బాలగిరిధర్,హెచ్ఆర్ ప్లాంట్ హెడ్ ఆనంద్ కుల్కర్ని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూరి జగన్నాధుడి ప్రత్యేక పూజలు

## కాటేదాన్ లో ఘనంగా జగన్నాథుడి రథయాత్ర..భారీగా తరలివచ్చిన భక్తులు

## రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి







**రాజేంద్రనగర్,జూన్27(సూర్యరేఖ)** పూరి జగన్నాధుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగను పురస్కరించుకొని డివిజన్ కాటేదాన్ దేవాలయంలో పూరి జగన్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కాటేదాన్ హనుమాన్ దేవాలయం నుంచి లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్‌లోని శ్రీ పూరి జగన్నాథ్ ఆలయం వరకు సాగినరథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.వేల సంఖ్యలో భక్తులు పాల్గొని ఇంత అంగరంగ వైభవంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అందరిపై ఆదేవుడి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని ఆకాంక్షించారు. శ్రీపూరి జగన్నాథ్ స్వామివారి ఆశీస్సులతో చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జన సంగ్రాహంతో కూడిన ఇంత మంచి కార్యానికి సహకరిస్తున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్, మన్మోహన్ రెడ్డి,గాయదర్, అభిమన్యు పొప్పట్ మున్నా,ఎన్ను శంకర్ రెడ్డి,రమేష్ రెడ్డి జగన్నాథ్ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి





**పెద్ద సంఖ్యలో మాదిగ సోదరులు పాల్గొనాలి..**

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ**

**రాజేంద్రనగర్,జూన్27(సూర్యరేఖ)** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకులను ఘనంగా జరుపుకోవాలని ప్రతి ప్రాంతం నుంచి మాదిగ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ ఆవిర్భావంతో ఎన్నో మైలురాళ్లను మాదిగ సోదరులు దాటారని గుర్తు చేశారు.శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని ప్రేమావతి పేట్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదగిరి మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ నాన్నగారి రాంచందర్ మాదిగల ఆధ్వర్యంలో జై భీమ్ జై రామ్ సంఘం భవనంలో అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్ మాదిగ,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం మాదిగల సమక్షంలో జరిగింది. మాదిగలమని చెప్పుకునేందుకు బాధపడ్డ స్థాయి నుంచి మాదిగలమని చెప్పుకొనే గొప్ప స్థాయికి రావడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని వ్యాఖ్యానించారు.ముప్పై ఏళ్ల పోరాటంలో అనేక రకాల ఇబ్బందులు అణచివేతలు,నిర్బంధాలు అరెస్టులు,జైలు జీవితాలు భరించి జాతికి న్యాయం కోసం అలుపెరుగని పోరాటంతో అంటరాని మాదిగ జాతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టిన చరిత్ర మంద కృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ ప్రేమావతి పేట్ గ్రామ అధ్యక్షులుగా ఎడ్లకాడి చంద్రశేఖర్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా గోల్కొండ శ్రీహరి మాదిగ ఉపాధ్యక్షులుగా కాసారం మహేష్ మాదిగ మంగలారం బాబురావు మాదిగ కోశాధికారిగా కవ్వగూడెం గౌతమ్ మాదిగ ఆర్గనైజర్ గా కవ్వగూడెం జనార్దన్ మాదిగ జాయింట్ సెక్రటరీలుగా జి.అక్షయ్ మాదిగ ఎ.సూర్య అంకిత్ మాదిగ,మెంబెర్స్ గా గోల్కొండ ద్వారకేష్ మాదిగ,బండారి వికాస్ మాదిగ,దాసరి ప్రేమ్ సాగర్ మాదిగ,గొల్లపల్లి అనిరుద్ మాదిగ ఎరుకలి నర్సింగ్ రావు మాదిగ గడ్డం హరి మాదిగలను నియమించారు.ఈ కారిక్రమంలో గోల్కొండ లేవి రాజ్ మాదిగ,బిఆర్ సుమన్ మాదిగ,ఆగపల్లి నర్సింహా మాదిగ,గడ్డం చింటు మాదిగ,ఎడ్లకాడి అనిల్ మాదిగ,టి.మోజెస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులతో గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరు

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి**





**శివంపేట,జూన్27(సూర్యరేఖ)** శివంపేట్ మండల కేంద్రంలోని పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్టులను సీఐటీయూ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా సీఐటియు ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది.గత ప్రభుత్వానికి పట్టిన గతి ఈ ప్రభుత్వానికి పట్టక తప్పదు అన్నీ హెచ్చరించారు.చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్ని ఆటంకాలు కల్పించిన పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగి తీరుతుందని తెలిపారు.అక్రమ అరెస్టులు కాదు చేతనైతే సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**శివంపేట,జూన్27(సూర్య రేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలను రాష్ట్ర పిసిసి కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేశారు.అందులో భాగంగా గ్రామంలోని పాఠశాల ప్రహరీ గోడ శంకుస్థాపన,గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మొన్నేగారి నాగరాణి,ముప్పిడి పద్మ,పిల్లి సుశీల మంగళపర్తి మల్లమ్మ,జోగు అంజమ్మ,దప్పు రేణుక,దాసరి కృష్ణవేణి,దాసరి శివమ్మల ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి పులిమామిడి నవీన్ గుప్తా,మాధవ రెడ్డి,కమలా పుల్సింగ్,వేణుగోపాల్ రెడ్డి,పిల్లుట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,బుర్ర రామా గౌడ్,సంద్ర సుదర్శనం,గొల్ల బిక్షపతి,బబ్బురి మల్లేష్,బబ్బురి శ్రీను,బొమ్మిడాల శంకర్,ముంద్రతి బాలేష్,బుర్ర మహేష్ గౌడ్ బండారి నగేష్,ఆంజనేయులు గౌడ్,గణేష్,అరుణ్,అలీ,గుర్రాల బాలేష్ పిల్లి మధు,పెద్దపులి సతీష్,సాలె దశరథ గాండ్ల కిష్టయ్య,పిల్లి సత్తయ్య గొల్ల స్వామి,బాసంపల్లి నరసింహులు,దినేష్ రెడ్డి,తలారి హనుమంతు,గుల్లయిగారి రవి,గొల్ల శ్రీశైలం,కొత్తపల్లి నాగేష్,ముప్పిడి వీరేష్,దాసరి బాబు,బాలనర్సయ్య,బక్క పోచయ్య,యేసు,పిల్లి సుధాకర్,కర్రే భాన్ను,గ్రామ పెద్దలు,గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డెక్కుతున్న మెట్లు..

**నిద్రావస్థలో మున్సిపల్ అధికారులు**



**కామారెడ్డి,జూన్27(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్ ఎక్కుతున్న మెట్లు రోడ్డు సగం వరకు వస్తున్నా ర్యాంప్ లు దీంతో ఇరుకుగా మారుతున్న రహదారులు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 35 వ వార్డు 12వ వార్డులో అక్రమంగా డ్రైనేజీ పైనే నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం చూసిచూడనట్లు వదిలేస్తున్నారు.దీంతో ఎవరు ఏమి అనకపోతే రోడ్డు మీదనే ఇల్లు కట్టేలా ఉన్నారు.ప్రజలు గజం జాగా అదనంగా వచ్చే అవకాశం ఉందనుకుంటే అది రోడ్డు అయినా సరే ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు.మరి కొంతమంది అయితే అవకాశం ఉంది కదా ఎవరి నుంచి ఎలాంటి అభ్యంతరాలు వస్తలేవు కదా అధికారులు కూడా ఏమి అనట్లేదు కదా అనుకోని రోడ్డు సగం వరకు ర్యాంపులు ఏర్పాటు చేసుకొని తమ ఇంటిని పొడవును పెంచుకొని నిర్మాణాలు చేపడుతున్నారు.ఇలా రోడ్డును ఆక్రమించి ర్యాంపులు ఏర్పాటు చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు ఫలితంగా రోడ్డు ఇరుకుగా మారుతుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.ప్రతిరోజు ఉదయాన్నే స్కూల్ బస్సులు పిల్లల కోసం వస్తుండడంతో ఎదురుగా వస్తున్న వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన వాటిని తొలగించి ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం- మున్సిపల్ కమిషనర్ రాజేందర్రెడ్డి రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు పూర్తి విరుద్ధమని,అలాంటి నిర్మాణాలను తమ సిబ్బందితో గుర్తించి తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## కమిషనర్ చంద్ర ప్రకాష్ ను సన్మానించిన ఎర్ర విజయ రావు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన చంద్రప్రకాష్ రెడ్డిని ఐఎన్టీయూసీ ఆటో స్టాండ్ నాయకులు ఎర్ర విజయరావు తోటి సభ్యులతో కలిసి శుక్రవారం తన కార్యాలయంలో శాలువాకప్పి సన్మానించారు. అంతరం ఎర్ర విజయ రావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందజేయాలని ఆయన కమిషనర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షులు ఎర్ర విజయ రావు,టి.నర్సింగరావు, సుధాకర్ సత్యనారాయణ దర్గపతి,రాజేష్, నరసింహ,ఓం రాజు,ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**ఆడబిడ్డలకు అండగా ఉంటాం..**
**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**
**83 మంది లబ్ధిదారులకు రూ.83 లక్షల 9 వేల962 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..**

**రామాయంపేట,జూన్ 27(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు.శుక్రవారం సాయంత్రం రామాయంపేట పట్టణంలోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్ నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ సర్కార్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. అందరి సహకారంతో మెదక్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రామాయంపేట మండలంలో మొత్తం 83 మంది లబ్ధిదారులకు 83 లక్షల 9 వేల 962 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే రోహిత్ రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రజిని కుమారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ గౌస్,గోపి, సిబ్బంది రోజా సునీత సుష్మ చంద్రకళ కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాత రావు,రమేష్ రెడ్డి, సరపు యాదగిరి,గజవాడ నాగరాజు యాదగిరి, సుందర్ సింగ్.చింతల స్వామి చిలుక గంగాధర్, అల్లాడి వెంకటి పోచమ్మల అశ్విని శ్రీనివాస్ రావిపల్లి అమర సేనారెడ్డి,నాగులు,పిట్ల ప్రకాష్ వినయ్ సాగర్, బైర కుమార్,వెంకట్ గౌడ్,లతో పాటు మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి సతీష్ కమల్ శ్రీధర్,సందీప్ వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ తల్లి దేవాలయం వద్ద మద్యం నిషేధం





**సర్కిల్ ఇన్స్పెక్టర్ సన శ్రీనాథ్**
**ఆలయ సమీపంలో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..**
**అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మద్యాన్ని ప్రోత్సహించరాదు..**
**వ్యాపార దుకాణదారులతో సమావేశం నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సన శ్రీనాథ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27(సూర్యరేఖ)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శామీర్ పేట కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో అమ్మవారి మొక్కులు తీర్చుకున్న అనంతరం భక్తులు మద్యం సేవించడం మానుకోవాలని శామీర్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సనా శ్రీనాథ్ తెలిపారు.అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న వ్యాపార దుకాణదారులతో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకున్న అనంతరం ఆలయ సమీపంలోని దుకాణదారులతో మాంసాహారం వంటకాలు వండించుకొని మద్యం సేవిస్తున్నారని తెలిపారు.దీంతో మద్యం సేవించిన అనంతరం మందుబాబులు స్థానికంగా ఘర్షణలకు దిగడం తో పాటు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ ప్రాంగణం సమీపంతో పాటు పరిసర ప్రాంతాలలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడాన్ని నిషేధిస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ సన శ్రీనాథ్ తెలిపారు.శుక్రవారం నుంచి అమ్మవారి దేవాలయ ప్రాంగణం చుట్టుప్రక్కల మద్యం సేవించరాదని పేర్కొన్నారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులను ఆలయ ప్రాంగణంలో ఉన్న వ్యాపార దుకాణదారులు మద్యం సేవించడానికి ప్రోత్సహించిన వారిపై,మద్యం సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని కాసిపేట పోలీస్ స్టేషన్ను సందర్శించిన మంచిర్యాల డిసిపి






**బెల్లంపల్లి,జూన్27(సూర్య రేఖ)** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని కాసిపేట పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ తో కలిసి సందర్శించారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు,పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిబ్బంది విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ చొరవతో దోమల నివారణకు ఫాగింగ్..




**నాంపల్లి,జూన్27(సూర్యరేఖ)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఖైరతాబాద్ జోన్ మెహిదీపట్నం సర్కిల్ 12 పరిధి గుడిమల్కాపూర్ డివిజన్ లోని పలు బస్తీలు,కాలనీలలో ప్రజలు దోమల సమస్య పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పూనుకున్నారు.దోమల సమస్యతో కంటిమీద కునుకు లేకుండా జాగరణ చేయవలసివస్తుండడంతో భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ జోనల్ కమిషనర్ తో చర్చించి 11 పెద్ద,3 చిన్న మెషిన్ లను ఉపయోగించి ఎంటమాలజీ సిబ్బందితో దోమల నివారణకు చర్యలు తీసుకోవడం జరిగింది.

### బాబుల్ రెడ్డినగర్ లో వైభవంగా జగన్నాథ రథయాత్ర..



**రాజేంద్రనగర్,జూన్27(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లో పూరి జగన్నాథ్ రథయాత్రను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.పూరి జగన్నాథ్ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్,సోమ శ్రీనివాస్ గుప్తా జగన్,సురేష్,సుధాం సుదర్శన్ పింటూతో కలిసి పూరి జగన్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాబుల్ రెడ్డినగర్ పురవీధుల్లో శ్రీపూరి జగన్నాథ్ రథయాత్ర భక్తుల ఊరేగింపు మధ్య కొనసాగింది.దారి పొడవునా భజనలు కోలాటాలు,వేషధారణ,నృత్యాలు,ఒగ్గు డోలు వంటి కళా ప్రదర్శనలతో ఆద్యంతం భక్తిశ్రద్ధలతో యాత్ర కొనసాగింది. వందలాదిమంది భక్తులు రథాన్ని లాగి భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...రథయాత్రలో జగన్నాథుడిని దర్శించుకునే మోక్ష లభించిందన్నారు.అందరిపై ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని ఆకాంక్షించారు.పూరి జగన్నాథ్ స్వామి వారి ఆశీస్సులతో చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురా రోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

### బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం



**మందమర్రి,జూన్27(సూర్య రేఖ)** సింగరేణి సంస్థలో జూనియర్ సర్వే అధికారిగా మందమర్రి ఏరియాలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న టీ సంపత్ ను సింగరేణి ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం జిఎం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారి టి సంపత్ ను ఏరియా సర్వే అధికారి భూక్య దేశాయ్ ఎస్ఎస్ఓ రామాచారిలు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఏరియాలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లడం బాధాకరమని అయినప్పటికీ అధికారులకు బదిలీల సహజమని ఎక్కడ పనిచేసిన సిబ్బంది కార్మికుల అదరాభిమానాలు చూరగొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే డిపార్ట్మెంట్ ఉద్యోగులు,అధికారులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి ఎమ్మెల్యేకు సన్మానించిన దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రెసిడెంట్



**బెల్లంపల్లి,జూన్27 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామిని అదాని సిమెంట్ దేవపూర్ ప్రెసిడెంట్ మ్యాను ఫ్యాక్చరింగ్ సత్యాబ్రత శర్మ, హెచ్ఆర్ లు మర్యాదపూర్వక కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెడ్ చిత్ వన్ బోరే,యునైటెడ్ బాలగిరిధర్ హెచ్ఆర్ ప్లాంట్ హెడ్ ఆనంద్ కుల్కర్ని,తదితరులు పాల్గొన్నారు

# నేడు మైలార్ దేవ్ పల్లి,హిమాయత్ సాగర్,నార్సింగి, ఇబ్రహీంబాగ్,లలో విద్యుత్ సరఫరా నిలిపివేత



**రాజేంద్రనగర్/బండ్లగూడ/మణికొండ,జూన్ 27** హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని పెద్ద మంగళారం విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు హీరాకాలనీ సన్ సిటీ ప్రధాన రహదారి,సివైఆర్ కన్వెన్షన్ భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ, కపిల్ నగర్,మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11గంటల నుండి11:30 వరకు పిఅంటీ కాలనీ కొంత భాగం స్పెషల్ బ్లాక్స్,విశ్వాసనగర్, మ్యాప్ ప్లే టౌన్,స్నేహిత హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు స్నేహిత హిల్స్ ఫేస్-1,2,ఇండియన్ స్కూల్,రాయల్ ఫర్నిచర్,కాళీమందిర్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదున్నర వరకు ఇండస్ వ్యాలీ సంజయ్ గాంధీ నగర్ భవానీకాలనీ బైరాగిగూడ శివసాయినగర్, సుబ్రహ్మణ్యకాలనీ రంగారెడ్డి కాలనీ దత్తాత్రేయ కాలనీ,వాల్మీకి ఆశ్రమం శివపురి,గంధంగూడ,గృహాలు, గంధంగూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వాంటేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వాంటెజ్ కాంప్లెక్స్, అడ్జసెంట్ విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

**మైలార్ దేవ్ పల్లిలో..**

మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సెక్షన్ పరిధి బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వినాయక నగర్ అయేషాకాలనీ అలీనగర్ అహమ్మద్ నగర్, కింగ్స్ ఎవెన్యూ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**నార్సింగిలో..**


నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. మార్కెట్ యార్డ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల పిజి కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు ఫెయిర్ ఫీల్డ్ కాలనీ పయనీర్ కాలనీ,ఇవీవీకాలనీ,వెంకటేశ్వర కాలనీ సాయిబాబా టెంపుల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడున్నర వరకు గిరిగడ్డ, నార్సింగి విలేజ్,ముప్ప విల్లాస్ ముప్పా అలేఖ్య, కోకాపేట్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో అక్షయపాత్ర విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు సెరినిటీ అపార్ట్మెంట్,ఉదయ నగర్ కాలనీ రెడ్డిబస్తి,కోకాపేట్ ప్రభుత్వ పాఠశాల, డిపిఆర్ అపార్ట్మెంట్,ఎర్త్ గుడ్ అపార్ట్మెంట్,రాజా పుష్ప,వెస్ట్ ఎవెన్యూ విల్లాస్,ఓపెన్ స్కై విల్లాస్, వెరిటేక్స్ ఇబ్రహీం బాగ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వాసవిఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు వైయస్సార్ కాలనీ వెంకటేశ్వర కాలనీ భాషాకాలనీ అలిజాపూర్ ఇవివికాలనీ, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ,ఇబ్రహీం బాగ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**ఇబ్రహీంబాగ్ (మణికొండ)లో..**

ఇబ్రహీంబాగ్ (మణికొండ)విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్ల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని జనచైతన్య విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి 9:30 వరకు హనుమాన్ నగర్, నాగేశ్వరరావు వెంచర్ ఎంప్లాయిస్ కాలనీ, తిరుపతమ్మ ట్రాన్స్ఫార్మర్ శ్రీహెూమ్స్,ఓల్డ్ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి 10 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13,కులి కుతిబ్ షాకాలనీ,స్కైలా అపార్ట్మెంట్స్ వినాయక నగర్ ఫేస్-2,న్యూఅల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో 9:30 నుండి 10 గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22 వరకు,ఆర్ఆర్ విలేజ్ పాయింట్స్,ఎన్ స్టూడియో విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 నుండి 10:30 వరకు పంచవటికాలని రోడ్ నెంబర్ 16 నుండి 32, 5జి,5ఈ,5హెచ్,5 ఐ,5జె,5కె,జన చైతన్య కాలనీ, లాంకో విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి11గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 3 నుండి 13 వరకు,డాలర్ హిల్స్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11గంటల వరకు శ్రీరామ్నగర్ కాలనీ,సెకరెట్ కాలనీ హనుమాన్ నగర్, విజేత వెనకవైపు,తుల్జారాం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11గంటల వరకు గోగ్రీన్ కాలనీ,తుల్జారాం టెంపుల్ వెనకవైపు,అల్కాపూర్ రోడ్ నెంబర్ 23,25,26,27,28,29,30,16,సెక్టర్4, పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం12 గంటల నుండి 12:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్1,2,ఏబిసి,ఆదిత్య ఫోర్ట్ విల్లాస్ శివాలయం తిరుమల హిల్స్,డాలర్ హిల్స్,కిబ్రి ఎంక్లేవ్ పుప్పాల గూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర వరకు పుప్పాలగూడ విలేజ్ మారుతీనగర్ దుర్గానగర్ రాఘవేంద్రకాలనీ, గోల్డెన్ ఓరియన్ మానస అపార్ట్మెంట్,ఎల్ఐసికాలనీ, అల్కాపూర్ రోడ్ నెంబర్ 8 ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.

# వ్యర్థ జలాలను వదులుతున్న ట్యాంకర్ పట్టివేత





**రూ. 5 వేలు జరిమాన విధించిన కమిషనర్ చంద్రప్రకాష్**

**ఆగ్రహం వ్యక్తం చేసిన పూడూరు గ్రామ మత్స్యకారులు..**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 27(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక పరిధిలోని మేడ్చల్ నుండి శామీర్ పేట్ పెద్ద చెరువుకు వెళ్లే వాగులో పూడూరు శివారు వద్ద శుక్రవారం ఉదయం టీజీ 11టీ1833 అనే నంబర్ గల సెప్టిక్ ట్యాంక్ వాహనం నుంచి తీసుకువచ్చి వ్యర్థ జలాలు వదులుతున్న వాహనాన్ని పూడూరు గ్రామ మత్స్యకారులు పట్టుకున్నారు. అనంతరం మేడ్చల్ పురపాలక శాఖ అధికారులకు,పోలీస్ అధికారులకు కాలుష్య నియంత్రణ అధికారి రాజేందర్,కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కాలుష్య నియంత్రణ కంట్రోల్ బోర్డ్ అధికారులు సంఘటన స్థలానికి విచ్చేసి వాగులోని నీటి శాంపిల్స్ సేకరించి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ పదార్థాలుగా నిర్ధారించారు. అనంతరం సమాచారం అందుకున్న కమిషనర్ చంద్ర ప్రకాష్ అక్రమంగా వాగులో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ పదార్థాలు వదిలిన వారికి రూ.5 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా పూడూరు గ్రామ మత్స్యకారులు మాట్లాడుతూ. పురపాలక సంఘం అధికారులు తూతూ మంత్రంగా రూ.5 వేలు జరిమానలు విధించి చేతులు దులుపుకొని వాహనాలను వదిలిపెట్టకుండా పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు వాహనానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సీవరేజ్ బోర్డు పేరు ఏర్పాటు చేసుకొని సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ జలాల తరలింపు దందా చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై వాటర్ బోర్డ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యదేచ్ఛగా వాగులోకి సెప్టిక్ ట్యాంక్, పారిశ్రామిక వ్యర్థ జలాలు మురుగు నీరు వదలడం వల్ల మత్స్య సంపదకు తీవ్ర ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పురపాలక మత్స్యశాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు మేడ్చల్ నుండి శామీర్ పేట్ వెళ్లే వాగులో పారిశ్రామిక రసాయన,సెప్టిక్ ట్యాంక్, మురుగునీటి వ్యర్థ జలాలు వదలకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు నీరుడి శ్రీరామ్, మర్రిచెట్టు మల్లేష్,నీరుడి శ్రీకాంత్ సాయి చంద్రయ్య, పురపాలకశాఖ సిబ్బంది మహేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్,తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి

**ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలను పరిశీలించిన ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు,ఎంపీడీవో**

**కోరుట్ల :** పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. శుక్రవారం ఆయన పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలను స్థానిక ఎంపీడీవో రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రఫీ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్న భోజనం చేసేందుకు కిచెన్ తోపాటు డైనింగ్ హాల్ ను నిర్మాణం చేయించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఐఎం పార్టీ నాయకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ..



**రామయంపేట,జూన్27(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా శుక్రవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మంగలి నర్సమ్మ ఇంటి నిర్మాణానికి టీపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలు ఉండకూడదు అనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేమే యాదగిరి, చింతల స్వామి,ప్రసన్నకుమార్,వార్డు ఆఫీసర్ శంకర్, శరత్,మంగలి సత్యం,మేస్త్రి నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## నా భర్తను రప్పించండి

**ఖమ్మం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో ఒక ఎన్నారై పెళ్లి వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భర్త నవీన్‌రెడ్డి తనను వేధిస్తున్నాడని.. తిరిగి అమెరికాకు తీసుకెళ్లడం లేదని భార్య దుబ్బాక శ్రావ్య ఆరోపించారు. సంతానం విషయంలో తనపై నిందలు వేసి వైద్య పరీక్షలు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును విచారిస్తున్న ఇల్లెందు సీఐ సత్యనారాయణను నవీన్‌రెడ్డి తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఐజీ సస్పెండ్ చేయడాన్ని శ్రావ్య తప్పుబట్టారు. పోలీసు ఉన్నతాధికారులు నిందితులకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ఓ ఎన్నారై పెళ్లి వివాదంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు సీఐ సత్యనారాయణ సస్పెన్షన్‌కు గురైన సంగతి తెలిసిందే. ఇల్లెందుకు చెందిన పెండ్లి నవీన్‌రెడ్డికి హైదరాబాద్‌లోని చెంగిచెర్లకు చెందిన దుబ్బాక శ్రావ్యతో 2023 జూన్‌లో వివాహం జరగ్గా.. పెళ్లి తర్వాత కొంతకాలం పాటు అమెరికాలోని డల్లాస్‌లో వీరి కాపురం సాగింది. అమెరికాలో ఉన్న సమయంలో నవీన్‌రెడ్డి, శ్రావ్యకు సమాచారం ఇవ్వకుండానే పలువురు డాక్టర్లతో ప్రెగ్నెన్సీకి సంబంధించిన కొన్ని పరీక్షలు చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత శ్రావ్యను హైదరాబాద్‌కు పంపించారు. సుమారు ఏడాది గడిచినా నవీన్‌రెడ్డి శ్రావ్యను తిరిగి అమెరికాకు తీసుకెళ్లలేదు. దీంతో ఆమె ఇల్లందు పోలీసులను ఆశ్రయించగా.. కేసు విచారణ చేపట్టిన సీఐను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. నవీన్ రెడ్డి తల్లిదండ్రుల పద్మజ, ఉపేందర్‌రెడ్డిని నిర్బంధంగా స్టేషన్‌లో ఉంచారన్న కారణంతో సీఐపై చర్యలు తీసుకున్నారు. తాజాగా.. ఈ వివాదంపై ఎన్నారై భార్య, బాధితురాలు శ్రావ్య స్పందించారు. పోలీసు ఉన్నతాధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు పోలీసులు మద్దతుగా నిలుస్తున్నారని మండిపడ్డారు. ఈ కేసులో విచారణ జరుపుతున్న ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణను సస్పెండ్ చేయడాన్ని ఆమె తప్పుబట్టారు. తన భర్త నవీన్‌రెడ్డి వీసా స్టాంపింగ్ పేరుతో ఆమెను భారత్‌కు పంపిన తర్వాత తిరిగి అమెరికాకు తీసుకెళ్లడం లేదన్నారు. సంతానం కలగడం లేదని, తనలో లోపం ఉందని తోటికోడలు, ఆమె భర్త హరీష్‌రెడ్డి తనను ఆస్పత్రులు, ఫెర్టిలిటీ సెంటర్లకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారని శ్రావ్య ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు తనలో ఎలాంటి లోపం లేదని, భర్తకు పరీక్షలు నిర్వహించాలని సూచించినా.. అత్తింటివారు తనపైనే నిందలు వేస్తూ మానసిక క్షోభకు గురిచేశారని వాపోయారు. తన కొడుకు ఇండియాకు రాడని, అతనిలో ఏ లోపం లేదని చెబుతూ.. తమకు ఐజీ అండగా ఉన్నారని ఉపేందర్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని శ్రావ్య ఆరోపించారు. పోలీసు కౌన్సిలింగ్‌కు కూడా రాకుండా తప్పించుకుంటున్న తన భర్తను అమెరికా నుంచి రప్పించి తనకు న్యాయం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రావ్య తండ్రి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. 20 రోజులుగా న్యాయం కోసం తిరుగుతున్నా తమను పట్టించుకునేవారు లేరని వాపోయారు. నవీన్‌రెడ్డి విషయంలో మాత్రం ఐజీ వెంటనే స్పందించారని ఆరోపించారు. తన కూతురికి న్యాయం జరగాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, డీజీపీని కలుస్తానని ఆయన తెలిపారు. ఈ కేసులో ఉన్నతాధికారుల జోక్యం, సీఐ సస్పెన్షన్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది

## ప్రైవేట్ రంగలో రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పెట్టాలి

**హైదరాబాద్ :** ప్రైవేట్ రంగలో రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పెట్టాలని సోషలిస్ట్ కూటమి జాతీయ కార్యదర్శి యల్, జైబాబు డిమాండ్ చేసారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ కూటమి రాష్ట్ర కమిటీ సమావేశంలో జైబాబు మాట్లాడుతూ జులై 21నుండి జరుగు వర్షాకాలసమావేశాల్లో బిల్లు తక్షణమే పెట్టాలని, అనేక దశాబ్దాలుగా వివిధ పార్టీల ఎంపి లు ప్రై వేట్ రిజర్వేషన్ బిల్లు పై పట్టు పట్టినా తిరస్కరణకు గురైందన్నారు బఇ, బబి, నీఎఇ, వఎఇ, లు ఎన్నో సంవత్సరాలనుండి సామాజిక, ఆర్థిక రంగాల్లో అవకాశల్లో సమాన ప్రాధాన్యం కోసం న్యాయం కోసం పార్లమెంట్ లోపల బైటా పౌర సమాజపక్షంగా పెద్దఎత్తున ఉద్యమం సోషలిస్ట్ పార్టీలు, కమ్యూనిస్ట్ లు ప్రజాసంఘాలనేతలు దేశావ్యాప్తంగా పోరాడుతున్న సంగతి దేశ ప్రధాని మోడీ ద్రుష్టి కి మరోసారి తెస్తూ తీబబ, ఎతీజూ, కాంగ్రెస్, తో సహా ప్రాంతీయ పార్టీలు ఈ న్యాయమైన డిమాండకోసం, కొన్ని రాష్ట్రాలు జర్ఖండ్,, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, కర్ణాటక 371ఆర్టికల్ తో ఉన్న అవకాశలతో చట్టాలు చేసిన సంగతి ప్రధాని గుర్తించాలన్నారు, హర్యానారాష్ట్రం ప్రై వేట్ రిజర్వేషన్ కల్పన చట్టం పై హైకోర్టు నిలుపుదలచేసిన దేశావ్యాప్తంగా అన్ని రాష్ట్రాల యూవత స్థానిక కోట భూమి పుత్రులుగా మూడింటా రెండు వంతులమంది కేంద్ర ప్రభుత్వమే ప్రైవేట్ రంగాన్ని బ్యాలెన్స్ చేసి చట్టం తీసుకు రావాలని స్వేచ్ఛ సమానత్వాలకు, రాజ్యాంగ ఉల్లంగణలు లేకుండా చట్టం చేయాలని సోషలిస్ట్ కూటమి డిమాండ్ చేస్తుందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రై వేట్ రంగమే కీలకమన్నారు, చైనాను మించి భారత్ జనాభా పెరుగుతున్నా 94%ప్రజలు అనార్గ నైజడ్ సెక్టర్ లో పనిచేస్తున్నారని ఇక్కడ కార్మికులు శ్రమ దోపిడీకి, యాజమాన్య దోపిడీకి గురై తీరని అన్యాయం జరుగుతుందని ప్రెయివేట్ సంస్థలను అందులో కార్మికులను గుర్తించే చర్యపై ముందుగా పార్లమెంట్ లో చర్చ పెట్టాలని కోరారు. ప్రభుత్వం వద్ద ప్రభుత్వ, ప్రెయివేట్ లో కార్మికులు 10,720,000కోట్లలో ఉన్నా చట్టం వస్తే 18కోట్ల మంది దేశ 'యువత ఒక్కసారిగా లబ్ధి పొందుతారని అందులో మొతంగా పెద్దఎతున్న బఇ బబి, నీనీఎఇ, వఎఇ లే లబ్ది చేకూరుతుంది అన్నారు, అధిక శ్రమ ఉత్పత్తి ఉన్నా కార్మికులకు సరైన వేతనాలు పిఎఫ్ గ్రాడ్యూటీ నూతన పెన్షన్ అందటం లేదన్నారు తెలంగాణ భూమి పుత్రులకు స్థానిక చదువు కున్న యువతకు విద్యా, ఉపాధి, ఆర్థిక రంగాల్లో సామాజిక న్యాయం జరగాలంటే పార్లమెంట్ నుండి రావాల్సిన చట్టం పై అన్ని పార్టీల ఎంపి లకు సిఎం రేవంత్ రెడ్డి దిశ దశ నిర్దేశం చేసి వర్షాకాలపార్లమెంట్ సమావేశాల్లో దగ్గరుండి ఎంపిలతో పట్టు పట్టి చర్చకు తెరలేపాలని ప్రైవేట్ రిజర్వేషన్ చట్టమ్ తెచ్చి తెలంగాణ ఆస్థిత్వాన్ని కాపడాలన్నారు,చట్ట బద్దత ఉన్న అన్నిరంగాలకు రిజవేషన్ వర్తించే చర్యలు రావాలి, డిలిమిటేషన్ కు నీఎఇ, వఎఇ,, జనాభాలెక్కలు తెల్చాలి రిజర్వేషన్ ల పై పరిమితి ఎత్తి వేసి బఇ, బబి, నీఎఇ, వఎఇ లకు రిజవషన్లు పెనీచాలని, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు తెలంగాణ పౌర సమాజ పక్షంగా సోషలస్ట్ కూటమి పోరులో బాగమవ్వాలని జైబాబు ఇలుపునిచ్చారు.

# 'కన్నప్ప' మూవీ హిట్టా? ఫట్టా?




**టైటిల్ :** కన్నప్ప
**నటీనటులు:** విష్ణు మంచు, మోహన్ బాబు, మోహన్‌లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్, శరత్ కుమార్, బ్రహ్మానందం తదితరులు
**నిర్మాణ సంస్థ:** ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ
**నిర్మాత:** మోహన్ బాబు
**కథ:** పరుచూరి గోపాల కృష్ణ,ఈశ్వర్ రెడ్డి, జి. నాగేశ్వర రెడ్డి తోట ప్రసాద్
**దర్శకత్వం:** ముకేశ్ కుమార్ సింగ్
**సంగీతం :** స్టీఫెన్ దేవస్సీ
**సినిమాటోగ్రఫీ:** షెల్డన్ చౌ
**ఎడిటర్:** ఆంథోనీ
**విడుదల తేది:** జూన్ 27, 2025

కన్నప్ప.. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో ఆయన ప్రధాన పాత్ర పోషించడంతో పాటు కథకుడిగా, నిర్మాతగాను వ్యవహరించాడు. మంచు ఫ్యామిలికి చెందిన మూడు తరాలు ఈ చిత్రంలో నటించాయి. అలాగే ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ లాంటి అగ్ర నటులు కీలక పాత్రలు పోషించడంతో ఈ చిత్రంపై ఆసక్తి పెరిగింది. ఇక టీజర్, ట్రైలర్ వచ్చాక ఈ సినిమాపై ఉన్న నెగెటివిటీ తగ్గిపోయింది. ప్రమోషన్స్ గట్టిగా చేయడంతో హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య నేడు(జూన్ 27) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో రివ్యూలో చూద్దాం

కథేంటంటే..

తిన్నడు(మంచు విష్ణు) పరమ నాస్తికుడు. అతని తండ్రి నాథ నాథుడు(శరత్ కుమార్) మాటే ఆయనకు వేదం. గూడెం ప్రజలకే ఏ కష్టం వచ్చినా ముందుంటాడు. పక్క గూడానికి చెందిన యువరాణి నెమలి(ప్రీతీ ముకుందన్)తో ప్రేమలో పడతాడు. ఓసారి గూడెంలో ఉన్న వాయు లింగం కోసం వచ్చిన కాల ముఖుడు (అర్పిత్ రాంకా) సైన్యంతో తిన్నడు యుద్ధం చేస్తాడు. ఈ విషయం కాల ముఖుడికి తెలిసి.. గూడెంపై దండయాత్రకు బయలుదేరుతాడు. అదే సమయంలో ఓ కారణంగా తిన్నడు గూడాన్ని వీడాల్సి వస్తుంది. నెమలితో కలిసి అడవికి వెళ్తాడు. శివుడి పరమభక్తురాలైన నెమలి.. దేవుడినే నమ్మని తిన్నడు కలిసి జీవితం ఎలా సాగించాడు? వీరి జీవితంలోకి రుద్ర(ప్రభాస్) ఎందుకు వచ్చాడు? శివరాత్రి రోజు ఏం జరిగింది? వాయు లింగం కోసం కాల ముఖుడు ఎందుకు వెతుకుతున్నాడు? పరమ నాస్తికుడైన తిన్నడు చివరకు శివుడు పరమ భక్తుడు కన్నప్పగా ఎలా మారాడు? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే..

కన్నప్ప కథ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. పరమ నాస్తికుడైన తిన్నడు పరమ భక్తుడిగా ఎలా మారాడు అనేది 50 ఏళ్ల క్రితమే కృష్ణం రాజు 'భక్త కన్నప్ప' చిత్రం ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించారు. అదే కథతో ఇప్పుడు మంచు విష్ణు 'కన్నప్ప' చిత్రాన్ని తీర్చిదిద్దాడు. ఓ భక్తి కథకు కావాల్సినంత కమర్షియల్ ఎలిమెంట్స్ యాడ్ ను నేటి తరానికి నచ్చేలా 'కన్నప్ప' కథను చెప్పాలనుకున్నారు. ఈ విషయంలో మంచు విష్ణుని అభినందించాల్సిందే. అయితే టెక్నికల్‌గా సినిమాలో చాలా లోపాలు ఉన్నాయి. సీజీ వర్క్ పేలవంగా ఉంది. వార్ సీన్స్ కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. అయితే ఎమోషన్‌ని తెరపై బాగా పండించి ఆ లోపాలను కాస్త కప్పిపుచ్చారు. భావోద్వేగ సన్నివేశాలను దర్శకుడు బాగా హ్యాండిల్ చేశాడు. ముఖ్యంగా చివరి 40 నిమిషాలు సినిమా చాలా ఎమోషనల్‌గా సాగుతూ.. శివ భక్తులను విపరీతంగా ఆకట్టుకుంటుంది.

శివుడు గొప్పతనాన్ని పాట రూపంలో చెబుతూ కథను ప్రారంభించాడు దర్శకుడు. ఆ తర్వాత తిన్నడు ఎందుకు నాస్తికుడిగా మారాల్సి వచ్చిందో అర్థవంతంగా చూపించారు. మంచు విష్ణు ఎంట్రీ కథనం ఆసక్తి పెరుగుతుంది. యువరాణి నెమలితో ప్రేమలో పడడం.. వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు యూత్‌ని ఆకట్టుకుంటాయి. పాటల పేరుతో భక్తి చిత్రంలోనూ శృంగార రసాన్ని బాగానే పండించారు. కొన్ని చోట్ల ఆ శృంగార రసం మితిమీరిపోయింది కూడా.

ఇక మోహన్ బాబు ఎంట్రీ, మోహన్ లాల్ ఎంట్రీ సీన్స్ అదిరిపోతాయి. అయితే ఫస్టాఫ్‌లో వచ్చే యుద్ద సన్నివేశాలు మాత్రం అంతగా ఆకట్టుకోలేదనే చెప్పాలి. ఓవరాల్‌గా ఫస్టాఫ్ పర్లేదులే అన్నట్లుగా సాగుతుంది. ఇక సెకండాఫ్‌లో కథనం పరుగులు పెడుతుంది. ముఖ్యంగా రుద్రగా ప్రభాస్ ఎంట్రి ఇచ్చిన తర్వాత కథనం మరింత ఆసక్తికరంగా సాగుతుంది. ప్రభాస్ కనిపించేది 20 నిమిషాలే అయినా.. ప్రేక్షకులు అలా చూస్తూ ఉండిపోతారు. క్లైమాక్స్‌లో విష్ణు నటన ఆకట్టుకుంటుంది. శివ భక్తులకు చివరి 40 నిమిషాలు అయితే విపరీతంగా నచ్చుతుంది.

ఎవరెలా చేశారంటే..

తిన్నడు అలియాస్ కన్నప్పగా మంచు విష్ణు బాగా నటించాడు. ముఖ్యంగా సెకండాఫ్‌లో విష్ణు నటన అదిరిపోతుంది. ఆయన కెరీర్‌లో బెస్ట్ ఫెర్పార్మెన్స్‌గా కన్నప్ప నిలిచిపోతుంది.

గూడెపు యువరాణి, శివుడి పరమ భక్తురాలు నెమలిగా ప్రీతి ముకుందన్ మంచి నటనతో ఆకట్టుకుంది. తెరపై కావాల్సినంత అందాలను ప్రదర్శిస్తూనే.. నటన పరంగాను మంచి మార్కులే సంపాదించుకుంది. విష్ణు, ప్రీతీల మధ్య కెమిస్ట్రీ బాగా వర్కౌట్ అయింది.

ఇక రుద్రగా ప్రభాస్ తనదైన నటనతో సినిమా స్థాయిని పెంచేశాడు. తెరపై కనిపించేది 20 నిమిషాలే అయినా.. అవే సినిమాకు కీలకంగా మారుతాయి. తిన్నడు, నెమలితో పాటు మహాదేవ శాస్త్రీ పాత్రలకు రుద్రకు మధ్య వచ్చే సీన్స్ అదిరిపోతాయి. ఆయన చెప్పే డైలాగ్స్ థియేటర్స్‌లో విజిల్స్ వేయిస్తాయి.

ఇక శివుడికి తనకంటే గొప్ప భక్తుడు లేడని భావించే మహాదేవ శాస్త్రీగా మోహన్‌బాబు తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. ఆయన డైలాగు డెలివరీ ఆ పాత్రకు హుందాతనం తెచ్చింది.

మోహన్‌లాల్ తెరపై కనిపించేది కాసేపే అయినా.. ఆ సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. శివుడి పాత్రలో అక్షయ్ కుమార్, పార్వతీదేవి పాత్రలో కాజల్ ఒదిగిపోయారు.

ఇక తిన్నడు తండ్రిగా శరత్‌కుమార్ నటన బాగుంది. కానీ, ఓన్ వాయిస్‌తో చెప్పిన డబ్బింగ్ బాగోలేదు. చిన్నప్పటి తిన్నడుగా నటించిన అవ్రామ్.. నటన పరంగా ఓకే కానీ డబ్బింగ్ దారుణంగా ఉంది. తెలుగు పదాలు సరిగా పలకలేకపోయాడు. బ్రహానందం, మధుబాల, శివబాలాజీతో పాటు మిగిలిన నటీనటులు తమ పాత్రల పరిధిమేర నటించారు.

సాకేంతికంగా సినిమా బాగుంది. స్టీఫెన్ దేవస్సీ పాటలు పర్వాలేదు కానీ నేపథ్య సంగీతమే అంతగా బాగోలేదు. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలను గుర్తు చేసేలా బీజీఎం ఉంది. షెల్డన్ చౌ సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది. న్యూజిలాండ్ అందాలను తెరపై చక్కగా చూపించాడు. ఆర్ట్ డిపార్ట్‌మెంట్ పనితీరు బాగుంది. ఎడిటింగ్ ఓకే. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్లు ఉన్నతంగా ఉన్నాయి.

## నిధి అగర్వాల్ వింత అలవాటు.. రాత్రిళ్లు అవి చూడాల్సిందేనట!



సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే టాలీవుడ్ హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. సినిమాలకు సంబంధించిన అప్డేట్స్‌తో పాటు, తన గ్లామరస్ ఫోటోషూట్స్‌తో తరచూ నెట్టింట్లో హల్‌చల్ చేస్తూ ఉంటుంది. అంతేకాక, అభిమానులతో చిట్‌చాట్ చేసి ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేయడంలోనూ నిధి ముందుంటుంది. తాజాగా, ప్రతి రోజు రాత్రి తానే చేసే ఒక ఆసక్తికర విషయాన్ని అభిమానులతో పంచుకుంది. రాత్రి సమయంలో నాకు ఒక మర్డర్ మిస్టరీ సినిమా లేదా వెబ్ సిరీస్ చూడడం అలవాటుగా మారింది. కానీ ఇప్పుడు కొత్త కంటెంట్ దొరకడం లేదు. దయచేసి నాకు మంచి మర్డర్ మిస్టరీలు సజెస్ట్ చేయండి. ఏ భాష అయినా సరే! అని నిధి తన ట్వీట్ ద్వారా ఫ్యాన్స్‌ను కోరింది. నిధి ట్వీట్ కు నెటిజన్ల నుంచి ఆశించినంత రెస్పాన్స్ వచ్చిందనే చెప్పాలి. కానీ చాలా మంది కాస్త సెటైరిక్ మూడ్‌లోనే ఆమెకి రిప్లై ఇచ్చారు. రాధే శ్యామ్, బ్రహ్మోత్సవం,ఆచార్య , అజ్ఞాతవాసి సినిమాలు మర్డర్ మిస్టరీలే అంటూ కామెంట్ చేశారు. ఇక "హరి హర వీరమల్లు" సినిమా ఇప్పటివరకు విడుదల కాకపోవడం కూడా మర్డర్ మిస్టరీ అయిపోయిందని ఓ అభిమాని ఫన్నీగా స్పందించాడు. మరికొందరు "ఆదిపురుష్", "ఫ్యామిలీ స్టార్", "శక్తి", "స్పైడర్", "వరుడు", "భోళా శంకర్" వంటి సినిమాల పేర్లను మర్డర్ మిస్టరీలు అంటూ సజెస్ట్ చేశారు. ఇక మేఘాలయ హనీమూన్ కేసు, తేజేశ్వర్ మర్డర్ కేసులాంటివి అసలైన మర్డర్ మిస్టరీలని, వాటి గురించి తెలుసుకోమంటూ కొందరు సలహాల ఇచ్చారు. ఇస్మార్ట్ శంకర్ చిత్రంతో మంచి క్రేజ్ తెచ్చుకున్న నిధి అగర్వాల్ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరి హర వీరమల్లు చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. అలానే రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ సినిమాల్లో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో తెరకెక్కుతున్నాయి.హరి హర వీరమల్లు సినిమా జూలై 24, 2025న విడుదలకు సిద్ధమవుతుండగా, ది రాజా సాబ్ మూవీ డిసెంబర్ 5, 2025న థియేటర్లలోకి రానుంది. ఈ రెండు సినిమాల తర్వాత తన కెరీర్ మరో మలుపు తిరుగుతుందన్న ఆశాభావం నిధిలో కనిపిస్తోంది.



## వారియర్‌గా రష్మిక మందన్నా

2018లో "ఛలో" తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన రష్మిక మందన్న ఇప్పుడు పాన్ ఇండియా హీరోయిన్‌గా సత్త చాటుతున్నారు. పుష్ప, యానిమల్, ఛావా సినిమాలతో పాటు రీసెంట్‌గా 'కుబేర'తో బాక్సాఫీస్ వద్ద మెప్పించారు. కిల్లర్ లుక్స్‌తో ఇటు యూత్ ఐకాన్‌గా, అటు దర్శక నిర్మతాల బెస్ట్ ఆప్షన్‌గా ఆమె మారిందని చెప్పవచ్చు. వరుస చిత్రాలలో తన అద్భుతమైన నటనతో రష్మిక అగ్ర నటిగా నిలదొక్కుకున్నారు. స్టార్ హీరోయిన్ స్టేటస్ దక్కించుకున్నారు. ఇప్పుడు ఆమె మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. త్వరలో 'మైసా' అనే సినిమాతో వస్తున్నట్లు ఒక పోస్టర్‌తో ప్రకటించారు. అందులో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి సినిమాపై ఆసక్తి పెంచారు. పాన్ ఇండియా రేంజ్‌లో రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. తాను గతంలో ఎప్పుడూ పోషించని పాత్రతో 'మైసా' కోసం చేస్తున్నట్లు రష్మిక చెప్పారు. అభిమానుల కోసం ఎప్పుడు కూడా కొత్తగా, భిన్నంగా ఉన్న పాత్రలే చేయాలనేది తన ఉద్దేశం అంటూ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమే అంటూ మైసా పోస్టర్‌ను రష్మిక షేర్ చేశారు. ఇప్పటి వరకు రష్మికను శ్రీవల్లి, గీతాంజలిగా చూసిన ప్రేక్షకులు త్వరలో ఒక వారియర్‌గా ఆమెను చూడనున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ మూవీని అన్ ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. మరిన్ని విషయాలు త్వరలో ప్రకటించనున్నారు.

## ఎన్టీఆర్- త్రివిక్రమ్ ప్రాజెక్ట్‌పై పెరిగిపోతున్న అంచనాలు



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం సినిమాల పరంగా దూసుకుపోతున్నాడు. చివరిగా దేవర పార్ట్ 1 చిత్రంతో సందడి చేసిన తారక్, మరి కొద్ది రోజులలో వార్ 2 చిత్రంతో పలకరించబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లో కూడా తన హవా కొనసాగించనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, ఫ్యాన్స్ మూవీపై ఓ రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకున్నారు. మరోవైపు తారక్ ..మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాతో మాస్ ట్రీట్ పక్కా రానుందని అంటున్నారు. ఇక జూనియర్ ఎన్టీఆర్.. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ భారీ మైథాలజికల్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఫిల్మ్ నగర్‌లో జోరుగా ప్రచారం నడుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందబోయే ఈ సినిమాకి సంబంధించిన కథపై ఇప్పటికే చర్చలు జోరుగా సాగుతున్నాయి. నిర్మాత నాగ వంశీ ఇటీవల ఇచ్చిన హింట్ ప్రకారం, ఈ కథ ఓ పౌరాణిక శక్తిరూపం అయిన సుబ్రహ్మణ్య స్వామి ఆధారంగా ఉండబోతుందనే వార్తలు వినిపిస్తున్నాయి. కుమారస్వామి, కార్తికేయ, మురుగన్ అని పిలిచినా అది ఆ ఒక్క దేవత రూపమే. అయితే త్రివిక్రమ్ ఈ పౌరాణిక అంశాన్ని ఎలా స్క్రీన్ పై ఆవిష్కరించబోతున్నారు? స్కంద పురాణం నుంచి ఎలాంటి సంఘటనలను కథలో మిళితం చేయబోతున్నారు? అన్నది సినీ ప్రేమికుల్లో ఆసక్తిని రేపుతోంది. తారక్ - త్రివిక్రమ్ మూవీ ఈ ఏడాది ప్రారంభమవుతుందనే ఊహాగానాలు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం ఇది 2026కి వాయిదా పడే అవకాశం ఉంది. ఈలోగా తారక్ ప్రశాంత్ నీల్ సినిమా పూర్తి చేస్తే, త్రివిక్రమ్ కూడా విక్టరీ వెంకటేష్ తో ఒక మూవీ పూర్తి చేయనున్నట్టు సమాచారం.తారక్ అంటేనే అన్ని రకాల పాత్రలను అవలీలగా చేయగల సత్తా ఉన్న నటుడు. ముఖ్యంగా పౌరాణిక పాత్రల్లో తన వేషధారణ, డైలాగ్ డెలివరీ తో అదరగొడతాడు. అలాంటి తారక్‌తో త్రివిక్రమ్ చేస్తోన్న ఈ సినిమా అతని కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందని విశ్లేషకుల అంచనా. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన అధికారిక అప్‌డేట్ ఎప్పుడొస్తుందో అని అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,